


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 29 ఆగస్టు 2025

పేజీలు 15





## కుప్పంలో అక్రమ నిర్మాణంపై అధికారులకు అంత ప్రేమ ఎందుకు?

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పంలో రాజు కాలువపై చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని తొలగించడంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతోంది. 'సూర్య ' దినపత్రికలో రాజు కాలువ పై అక్రమ నిర్మాణానికి సంబంధించి వరుస కథనాలు రావడంతో స్పందించిన అధికారులు కాలువ పై చేపట్టిన అక్రమ కల్వర్టు నిర్మాణాన్ని ఆగ మేఘాలపై కూల్చేసినట్లు కలరింగ్ ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప మిగతా 2లో..





అధికారం వచ్చింది కదా.. అందిన కాటికి దోచేద్దామని కోట్ల విలువ చేసే భూమిపై భూకబ్జాదారుల కన్ను పడింది.. కన్నుపడిన వెంటనే కాజేసేందుకు పథకం వేశారు. అధికారమే అండగా రెచ్చిపోతూ ప్రభుత్వ భూమిని పట్టపగలే చదును చేస్తూ.. తమ హస్తగతం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూశాఖ అటువైపు కన్నెత్తి కూడా చూసిన పాపానపోలేదు. ఈ కబ్జాదారుల అక్రమాలను పట్టించుకునే వారే కరువయ్యారని అధికారులు, సహకరిస్తున్న నాయకుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు..

// వి.కోట, మేజర్ న్యూస్ //



### గుట్ట భూమి-కబ్జా



## పేదల భూమిపై పెద్దల కన్ను..

- కబ్జాదారులు బరితెగింపు బరితెగింపు..!
- కోట్ల విలువ చేసే-ప్రభుత్వ భూమి కబ్జా
- గతంలో ఇంటి పట్టాల కోసం రిజర్వ్ చేసిన భూమిని చదును చేస్తున్న అక్రమార్కులు
- 10 కోట్లు విలువ చేసే భూమి మాయం చేసేందుకు కుట్ర
- అధికార పార్టీ అండతో కబ్జా..
- అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ శాఖ
- ప్రభుత్వ భూమిని రక్షించాలని ప్రజలు డిమాండ్

వివరాలు 2లో

చిత్తూరు జిల్లా వి.కోట పట్టణం దినదినాభివృద్ధి చెందుతోంది. భూముల విలువ అమాంతంగా పెరిగిపోతోంది. ఇదే అదనుగా తెలుగు తమ్ముల్లు రెచ్చిపోతూ.. ప్రభుత్వ భూములపై కన్నేసి కబ్జా చేస్తున్నారు. కోట్ల విలువ చేసే భూములను కొల్లగొడుతూ తమ హస్తగతం చేసుకుంటున్నారు. పేదల కోసం రిజర్వ్ చేసిన భూముల్ని మాయం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే పత్రపల్లి రెవెన్యూ బ్లాక్ సర్వే నెంబర్ 376 లో 123.43 ఎకరాలు ప్రభుత్వ అనాధీన భూమి వుంది. పక్కనే కర్ణాటక సరిహద్దు ఉంది. అక్కడ కర్ణాటక ప్రభుత్వం నూతనంగా వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేస్తోంది. దీని ఆనుకొని ఈ భూమి ఉంది.



## అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం


వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా జీ.ఎం.రాజు

నియోజకవర్గం రైతులకు అండగా ఉంటా..

ఏఎంసీ చైర్మన్ జీ.యం.రాజు 2లో..

## నేడు కుప్పంకు విచ్చేయనున్న సీఎం

జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ 2లో..



## కుప్పంలో అక్రమ నిర్మాణంపై..
## అధికారులకు అంత ప్రేమ ఎందుకు..?

మొదటిపేజీ తరువాయి

అక్రమ నిర్మాణాన్ని తొలగించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతోంది. రియల్ ఎస్టేట్ దందా అక్రమ నిర్మాణం పై అధికారులకు అంత ప్రేమ ఎందుకు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కుప్పం బైపాస్ రోడ్ లోని విజలాపురం సర్కిల్ వద్ద ఓ ప్రైవేట్ లే అవుట్ కోసం ఎలాంటి అనుమతులు లేకుండా రాజు కాలువ పై అడ్డంగా కల్వర్టు నిర్మాణం చేపట్టిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. పత్రికల్లో వరుస కథనాలు వచ్చిన అధికారులు నామమాత్రంగా అక్రమ నిర్మాణాన్ని తొలగించి చేతులు దులుపుకున్నారే తప్ప పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటంటే జనం ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు చేపట్టి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను పూర్తిగా తొలగించి..నిబంధనలు విస్మరిస్తున్న నిర్మాణాల పై దృష్టి సారించి, నామమాత్రంగా కాకుండా పూర్తిగా తొలగించే చర్యలు వెంటనే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు కుప్పంకు విచ్చేయనున్న సీఎం

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆగస్టు 29 ,30 న కుప్పంకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఆగస్టు 29న బెంగళూరు విమానాశ్రమ నుండి బయలుదేరిసా 6.00 గం.లకు శాంతిపురం మండలం తుంసి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం శాంతిపురం మండలంలోని ముఖ్యమంత్రి గారి కడేపల్లి స్వగృహమునందు ఆరోజు రాత్రి బస చేస్తారు,ఆగస్టు 30 ఉ.10.00 గం.లకు కడపల్లె, శాంతిపురం మండలం నందు ఉదయం సమయంలో స్వగృహం నుంచి బయలుదేరి హంద్రీనీవా కాలువ పరమ సముద్రం గ్రామానికి ఉ. 10.30 గం. లకు గంగ హారతి కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉ. 11.15 గం. లకు పరమ సముద్రం చెరువు పక్కన గల బహిరంగ సభకు చేరుకుని, ఉ. 11.20 గం.లకు అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొని, ఉ. 11.50 గం.లకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం మ. 2.00 గం. లకు పారిశ్రామిక వేత్తలు మరియు ఇతర విశిష్టులతో సమావేశంలో పాల్గొని, మ. 3.45 గం. లకు రోడ్డు మార్గంలో బహిరంగ సభ నుంచి పరమ సముద్రం గ్రామం నందు గల హెలిపాడ్ వద్దకు చేరుకొని 3.55 గం. లకు హెలికాప్టర్ లో 4.40 గం. లకు బెంగళూరుకు చేరుకోవడం జరుగుతుందని ఆ ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పేదల భూమిపై-పెద్దల కన్ను

మొదటిపేజీ తరువాయి



గత ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని నివేదికలు సిద్ధం చేసింది. కార్యరూపం దాల్చేలోపు అధికారం కోల్పోయింది. ప్రస్తుత తెదేపా అధికారంలోకి వచ్చింది. ఇదే అదునుగా పట్రపల్లి గ్రామానికి చెందిన ఓ కబ్జాదారుడు ఈ ప్రభుత్వ గుట్ట పోరంబోకు పై కన్నేశాడు. యంత్రాలతో చదును చేస్తున్నాడు. ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కాంప్లెక్స్ లు కూడా నిర్మించారు. ప్రస్తుతం గుట్టచదును కాకుండా ప్రభుత్వ భూమిని చదును చేస్తున్నారు. చౌల్ట్రీ నిర్మించాలని ప్రయత్నిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పైసా పెట్టుబడి లేకుండా కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కొట్టేసేందుకు యత్నించడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఆక్రమణ భూమి సుమారు పది కోట్ల పలుకుతుంది. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖ దేనిని చెబుతున్నారు. నెల రోజులుగా ప్రభుత్వ భూమిని హిటాచి యంత్రాలతో చెరబడుతున్నారు. ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజలు ప్రశ్నిస్తే అధికారంలో వున్నాం..భూములన్నీ మావే అంటూ బుకాయిస్తున్నారు. అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతూ రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ప్రభుత్వ భూములను అక్రమార్కులకు ధారాదత్తం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం పేదలకు పట్టాలు పంపిణీ చేయాలని ఈ భూమిని గుర్తించింది. నివేదికలు సైతం స్థానిక రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి పంపారు. ప్రస్తుతం ప్రభుత్వం పేదలకు మూడు సెంట్లు స్థలము ఇస్తామని చెబుతోంది. ఈ ప్రభుత్వ భూమిని పేదల ఇంటి పట్టాల కోసం ఎందుకు ఇవ్వకూడదని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల కోరల నుంచి రక్షించాలని నినదిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జాకోరుల నుంచి రక్షించి పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



**కుప్పం,మేజర్ న్యూస్:** పార్టీ కోసం కష్టపడే విధేయుల కు తప్పక పదవులు వరిస్తాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ముందుగా కుప్పం చెరువు కట్ట నుండి ర్యాలీ గా వచ్చి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి భారీ ఎత్తున బస్టాండు వరకు ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లు హాజరయ్యారు. అనంతరం గుడిపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, శెట్టిపల్లికి చెందిన జీ.యం.రాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణం చేశారు. అనంతరం , వైస్ చైర్మన్ గా ప్రియా శరవణ, డైరెక్టర్లుగా తులసి బాబు, సుబ్బు గౌడు, చంద్రకళ, పవన్ కుమార్, శ్యామలమ్మ, హరినాథ్ రెడ్డి, జి.వడివేలు, వల్లియప్ప, భానుమూర్తి, ఉదయ్ కుమార్, ఇర్ఫాన్ లు13 మందితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతులకు అండగా నిలవాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి వారు ప్రజలకు వివరించారు. నియోజకవర్గం రైతులకు అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా వ్యవసాయ మార్కెట్ పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ చైర్మన్ ను, డైరెక్టర్లకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శాంతిపురం మండలం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, గుడిపల్లి మండలం పార్టీ అధ్యక్షుడు బాబు, రామకుప్పం మండలం అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్ మరియు నాలుగు మండలాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించిన సబ్ కలెక్టర్

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం తూపిలి పాలెం సముద్ర తీరం వద్ద వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గురువారం వినాయకుడి బొమ్మల నిమజ్జనం కార్యక్రమాలను గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఎస్పి గీతా కుమారి అధికారులతో కలిసి పరిరక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ రఫీ పాల్గొని సబ్ కలెక్టర్ కి దగ్గరుండి నిమజ్జన ఏర్పాట్లను గురించి తెలియజేశారు. ఈ నిమజ్జన కార్యక్రమం మొత్తం పది రోజులు ఉన్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరికి డ్యూటీలు వేయడం జరిగిందని ఎంపిడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు తెలిపారు. పోలీసు వారు తమ సిబ్బందిని ఏర్పాటు చేశారు. మెరైన్ పోలీస్ సిబ్బంది మొత్తం 16 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అపరిశుభ్రత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పేర్కొన్న చెత్తని వెంటనే తొలగించవలసిందిగా పంచాయతీ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు చిన్నయ్య, సురేష్ బాబు, రమేష్ దగ్గరుండి ఏర్పాట్లను చూశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, ఆర్ అండ్ బి ఏ.ఈ ట్రాన్స్ కో ఏ.ఈ, సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





### మోక్ష గణపతి పదవ వార్షికోత్సవ
## సంబరాలలో లక్ష్మీపతిరాజు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం శెట్టిపేటలో గల శ్రీ మోక్షగణపతి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత మాదిరాజు లక్ష్మీపతి రాజు కుటుంబం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరిగాయి. వినాయకుని లడ్డు కి మంచి గిరాకీ ఏర్పడింది. వేలంపాటలో గ్రామానికి చెందిన లోకేష్ రూ 1.60 లక్షలు హెచ్చుగా పాడిన దక్కించుకున్నారు. అదేవిధంగా స్వామివారి మెడలో ఉన్న పల తినబండారాలు శాతం రూ 30 వేల వరకు వేలంలో పాడి దక్కించుకున్నారు. అంతకుముందు ఉదయం నుంచి వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి విశేషాలు అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించి పంచాయతీలోని శెట్టిపేట, ఎర్రగానిపల్లి, కొత్త ఇండ్లు ,మేకల చెన్నేపల్లి, ముదిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో స్వామివారి ఊరేగించారు. ఈ ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రంతా భక్తులు జాగారం ఉండి స్వామివారి కి ముడుపులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## కోడిపందం నిర్వాహకుల అరెస్టు..

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** కోడిపందాలు ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ బుటకపల్లి మురుకు గుంట కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే వెళ్లి దాడి చేయగా కోడిపందాలు ఆడుతున్న రామ్మూర్తి ఆనందలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు ,రెండు కోడి కత్తులు, రూ 1800 లు స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహారాష్ట్ర గవర్నర్‌కు
## వీడ్కోలు పలికిన మంత్రి జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణమైన మహారాష్ట్ర గవర్నర్ సి.పి రాధా కృష్ణన్ కి రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వీడ్కోలు పలికారు. తుడా చైర్మన్ సి .దివాకర్ రెడ్డి, ఇతర బి. జె.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.



## రెండు బైకులు ఢీ ..
### ఇద్దరికి గాయాలు



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** రెండు మోటర్ సైకిళ్ల ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన నాయుడు పేట పట్టణంలోని పాత తహశీల్దారు కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. వివరాల మేరకు.. పట్టణానికి చెందిన పుష్ప సాయితేజ, గణేష్‌లు మోటర్ మోటర్ సైకిల్లో వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందజేశారు. ప్రథమ చికిత్స అనంతరం పుష్ప సాయితేజను నెల్లూరుకు తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్ణముఖి నదిలో మహిళా డెడ్ బాడీ కలకలం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండల పరిధిలోని దిగువ కలవకూరు వద్ద స్వర్ణముఖి నదిలో గుర్తు తెలియని మహిళా మృతదేహం గురువారం ఉదయం లభ్యమైంది. శవం పూర్తిగా కుళ్ళిన స్థితిలో ఉంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె. నాగరాజు నది వద్దకు చేరుకొని మృత దేహాన్ని పరశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కాణిపాకంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు





**ఐరాల (మేజర్ న్యూస్):** ప్రమాణాలకు పప్రసిద్ధి కాంచిన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో బుధవారం వినాయకచవితి వేడుకలు అత్యంత వైభంగా జరిగాయి.ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల కు ముందురోజువినాయకచవితి వేడుకలు జరుగుతుంటాయి. ఈమేరకు బుధవారం దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వేకుజామున 4 గంటలనుంచే స్వామి వారికి సుప్రభాత సేవ, బిందు తీర్థం, నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా ఉదయం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.అలాగే ప్రధానాలయంలోని గర్భాలయం, ఆంత్రాలయం, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం,నవగ్రహల ఆలయం,అద్దాలు మేడ, శుభదమండపం,బంగారు ధ్వజస్థభం లను వివిధ రకాల విదేశ పరిమిళ పుష్పాలతో,మామిడి తోరణాలు, అరటి బొడ్డెలు,వివిధ రంగుల విద్యుత్ దీపలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి.అలాగె రాత్రి సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ వరుస ఉభయదార్లు అయిన కాకర్లవారిపల్లికి చెందిన గాలి మునస్వామి నాయుడు ఉభయదార్లుగా వ్యవహరించారు. అనంతరం వివిధ రకాల పరిమిళ పుష్పాలతో విశేషంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాల నడుమా గ్రామా పురవీధులు గుండా ఊరేగించారు. బుధవారం వేకుజామున నుంచే భక్తులు స్వామి వారి దర్శనార్థం కుల్లైన్లలో బారులు తీరిరారు. సాయంత్రం కాణిపాకం గ్రామానికి చెందిన విగ్నేశ్వర యువజన సంఘం వారిచే పుష్పకావళ్ళు సమర్పించారు. భక్తులకు స్వామివారి ఉచిత అన్న ప్రసాధము,వాటర్ బాటల్స్ అందజేశారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ అలయ ఈఓ పెంచుల కిషోర్‌లు చేతులు మీదగా స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్భంగా గణేష్ దీక్ష మాలధారణ ఇరుముళ్లు విరమణ హొమగుండాలను ప్రారంభించారు.

**వరసిద్ధునికి ప్రభుత్వం పట్టు వస్త్రాల సమర్పణ:**
కాణిపాకం దేవస్థానంలో బుధవారం జరిగిన వినాయకచవితి పర్వదినాన్ని పుర ష్కరించుకొని స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ఆనం రామనారాయణ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు తీసుకొని రాగా రాజగోపురం వద్ద ఆలయ ఈవో పెంచుల కిషోర్ ,అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ పెంచుల కిషోర్ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు ,చిత్ర పటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి సి వెల్ఫర్ శాఖ మంత్రి సవిత, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, కుటుంబ సమేతంగా విజయనగరం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయనలతో పాటు కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ మణినాయుడు, ఆలయ ఉభయదార్లు సంఘం అధ్యక్షులు ఈశ్వర బాబు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, ఎఈఓ లు విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవ రెడ్డి, ,జిలాల్లోని వివిధ శాఖల అధికార్లుతోపాటు ఆలయ ప్రధాన అర్చకులు ఎన్ సోమశేఖర్, పలువురు అర్చకులు, వేదపండితులు, ఉభయదార్లు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ శక్తి పీఠంలో శ్రీ సరస్వతి మేధోల్క గణపతి హొమము

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని రాయలచెరువులో వెలసియున్న శ్రీ శక్తిపీఠం నందు గురువారం శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు 2'వ రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం లక్ష మొదకాలతో నిర్వహిస్తున్న హొమలలో భాగముగా రెండవ రోజు 11,116 మోదకములతో శ్రీ సరస్వతీ మేధోల్క గణపతి హొమముని నిర్వహించారు. మాస వారాహి పంచమి సందర్భంగా శ్రీ శ్వేత వారాహి దేవికి మృత్తిక పూజలి ప్రత్యేక హొమం నిర్వహించి, భక్తులకు మృత్తిక ప్రసాదము పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలలో దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది.



## వినాయక పూజలలో తెలుగుదేశం నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నేతలు నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో పలు వార్డులలో వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు నాగమల్లి దుర్గాప్రసాద్, కోలా గోవర్ధన్, వి బాలాజీ, నాగమల్లి వినయ్ కుమార్, వజ్రం కిషోర్, సాయి, మస్తాన్, ఈశ్వర్, కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట ప్రెస్ క్లబ్‌లో వినాయక చవితి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరి గాయి. మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వినాయకుని ప్రతిమను ప్రతిష్టించి రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి రాయల్ కందుకూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పాత్రికేయులు మురగయ్య, కార్యదర్శి మణి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు, ఈ.సి మెంబర్లు పాల్గొన్నారు.

### విఘ్నేశ్వరుడుని దర్శించుకున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మురళి రాయల్



**రేణిగుంట, మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగ పురస్కరించుకొని రేణిగుంట శ్రీ వరసిద్ధి వినాయక ట్యాక్సీ స్టాండు ఆధ్వర్యంలో ప్రతిష్టించిన స్వామి వారిని దర్శించుకున్న రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి రాయల్ కందుకూరి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన స్వామివారికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ట్యాక్సీ స్టాండు డ్రైవర్లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేపట్టారు. అనంతరం ట్యాక్సీ స్టాండు డ్రైవర్లు అధ్యక్షులు షంషీర్ మురళి రాయల్‌కు దుశాలువతో ఘనంగా సత్కరించి తీర్థం ప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు మణి,మధు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్ళు జైలు శిక్ష..

**చిల్లకూరు, మేజర్ న్యూస్**
2021 సంవత్సరంలో చిల్లకూరు మండలం. తీపనూరు గ్రామానికి చెందిన కన్నా శ్రీనివాసులు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను అపహరించి వరగలి క్రాస్ రోడ్ ప్రాంతంలోని ఓ పాడుబడిన ఇంట్లో అత్యాచారం చేసిన కేసులో నెల్లూరు ఫోక్సో కోర్టు జడ్జి గారైన సిప్పిరెడ్డి సుమ గారు ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్షను విధించారు. దర్యాప్తు అధికారి అప్పటి డి.ఎస్.పి రాజగోపాల్ రెడ్డి,ప్రస్తుత గూడూరు రూరల్ సిఐ కిషోర్ బాబు గారి పర్యవేక్షణలో ముద్దాయికి శిక్ష పడేందుకు కోర్టు సిబ్బందిని, ఫిర్యాదుదారులను మరియు సాక్షులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా ముద్దాయికి శిక్ష పడేంతవరకు మోనిటరింగ్ చేశారు.

# బొజ్జ గణపయ్య సేవలో డిఎస్పి సాయినాథ్

**చిత్తూర్ అర్బన్ మేజర్ న్యూస్:** వినాయక స్వామి చవతి ఉత్సవాలలో భాగంగా నగరంలోని స్థానిక 32, 34 డివిజన్ సమీపంలోని స్థానిక రామనగర్ కాలనీ నందు మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు ఏర్పాటు చేసిన నెమలి వాహనంపై ఆసీనులైన వినాయక స్వామివారిని గురువారం చిత్తూర్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సాయినాథ్ దర్శించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణపయ్యకు ఆయన తొలి పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి తొలి పూజకు విచ్చేసిన డి.ఎస్.పి సాయినాథ్ ను నిర్వాహకులు శివయ్య, విక్రమ్, హర్షవర్ధన్, జ్యోతి, వాసు, నాగయ్య తదితరులు ఘనంగా ఆహ్వానించారు అనంతరం ఆయన స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి స్వామి వారి శేష వస్త్రాలను తీర్ధ ప్రసాదాలను అందించారు. అనంతరం స్వామివారి వద్ద చిరంజీవి వర్షిత మిత్రబృందం ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలి రోజు పూజకు ఉభయదారులుగా రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వరదరాజులు,32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి హేమావతి తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మట్టి విగ్రహాలను పూజించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. బుధ వారం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని చిత్తూరు నగర పాల సంస్థ 42వ వార్డు గాంధీ రోడ్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి విజయాలను అందించే వినాయక స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించాలని, పూజకు మట్టి విగ్రహాలని వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, స్థానిక కార్పొరేటర్ శశి కుమార్, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలోని వినాయక సాగర్ లో వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం రాత్రి కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు సిబ్బందికి వివరించారు. విగ్రహాలను తీసుకు వచ్చే పోలీసులు సూచించిన మార్గంలోనే వెళ్లి నిమజ్జనం చేయాలని అన్నారు. నిమజ్జన సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తెప్పలపైకి ఎక్కువ మందిని వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఆదివారం ఎక్కువ విగ్రహాలు వస్తాయని అన్ని శాఖల అధికారులు, నిమజ్జన కమిటీ ప్రతినిధులు సమన్వయం చేసుకుని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డీఎస్పీ భక్తవత్సలం, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, గుండాల గోపి తదితరులు ఉన్నారు.

## వాడి వేడిగా జరిగిన మున్సిపల్ సమావేశం




**పలమనేరు మేజర్‌న్యూస్:** మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. అజెండాలోని అన్ని అంశాలకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అదేవిధంగా 6వ వార్డు కౌన్సిలర్ శారద తమ గ్రామానికి వెళ్లే రహదారి పనులకు ప్యాచ్ వర్క్ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా హంద్రీనీవా జలాలు కుప్పం కు వెళుతుండడంతో పలమనేరు మున్సిపాలిటీ లోని ప్రజల కు త్రాగునీటి సమస్య ఎప్పటినుండో వెంటాడుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా హంద్రీనీవా జలాలను తమ కౌండిన్య నదికి నీటిని మళ్లీస్తే మున్సిపాలిటీ లోని ప్రజలకు తాగునీటి సమస్య ఉండదన్నారు. అదేవిధంగా వర్షాలు పడడం వలన ప్రజలు రోగాల వారిని పడకుండా ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆరోగ్య క్యాంపుల ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కౌన్సిలర్ నాగరాజ్ తమ వార్డులో వారు బోర్లు వేసుకుంటే తమకు తెలపకుండా ఎలా అనుమతులు ఇస్తారని కమిషనర్ను ఆయన నిలదీశారు. ఇంకను అనేక సమస్యలు కౌన్సిలర్లు కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వాటన్నింటినీ కూడా దృష్టిలో పెట్టుకుని సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన సీఐ మురళీ మోహన్



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు అర్బన్ సిఐగా విధుల్లో చేరిన మురళీమోహన్ గురువారం మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. గంగవరం రూరల్ సీఐ గా పని చేస్తున్న ఈయన బదిలీపై పలమనేరు అర్బన్ స్టేషన్ కు విచ్చేశారు. దీంతో విధుల్లో చేరిన అనంతరం ఎమ్మెల్యేను కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఐకు సూచించారు.

## కారు బోల్తా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో కారు బోల్తా పడింది, గురువారం రాత్రి భారీ వర్షం పడడంతో పోలీస్ స్టేషన్ మలుపు వద్ద కాలువలో మీరు ఎక్కువగా ప్రవహించడంతో ఎటు వెళ్లాలో తెలియక మురికి కాలువ కారు బోల్తా పడింది. చిన్నపాటి వర్షం పడితే ఈ కాలువ ఇంటికి పోయి రోడ్డుపై ప్రవహిస్తుంది. ఇప్పటికైనా రోడ్డు భవనాల శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు, స్థానిక శాసనసభ్యులు స్పందించి ఊడిపోయిన కాలువను కూడిపోయిన కాలువను మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.






## రైతు సంక్షేమమే టిడిపి ధ్యేయం ఘనంగా ఏఎంసి కమిటీ ప్రమాణస్వీకారం

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి రైతు సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చంద్రబాబు పని చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం కుప్పం ఆర్టీసీ బస్టాండ్ నందు గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం రైతులు చాలా వరకు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న సందర్భంగా వారు ఆర్థికంగా అన్ని రకాలుగా ఎదగాలని డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ తీసుకొచ్చిన విషయం గుర్తు చేశారు. ఇక్కడ నీటి కొరత ఎక్కువగా ఉండడంతో కృష్ణా జలాల ద్వారా కుప్పంకి హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పం మండలం పరమసముద్రం చెరువుకు నీరు చేరడం వల్ల కుప్పం ప్రాంతం ఇక వ్యవసాయం రంగంలో దూసుకుపోతుందన్నారు. ఇక్కడే వ్యవసాయం.. ఇక్కడే మార్కెట్ ద్వారా క్రయ విక్రయాల ద్వారా రైతులు మరింత అభివృద్ధి చెందుతారని తెలిపారు. అందుకు ముందు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ గా జి.ఎం. రాజు, వైస్ చైర్మన్‌గా ప్రియా శరవణ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, ఉడా చేర్మెన్ డా. సురేష్ బాబు, టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్, అలాగే తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# గ్రామ సభల ద్వారా సబ్ డివిజన్ దరఖాస్తులు స్వీకరణ

**- ప్రజల సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గ్రామ సభల ద్వారా సబ్‌డివిజన్‌కు దరఖాస్తులు స్వీకరించబడునని, జాయింటు పట్టాదారులకు వెసులుబాటు కల్పిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి గురువారం ఓ ప్రకటన తెలిపారు. చిత్తూరు జిల్లాలో 2022- 2024 సంవత్సరంలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన భూ యజమానులకు సంతోషకరమైన సమాచారం. రీసర్వే పూర్తి కాబడిన గ్రామాల యందు వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులకు వారి యొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వం వారు నిర్దేశించిన 500 రూపాయల రుసుంను పూర్తిగా మినహాయించి ఉచితంగా ఈ సేవను పొందుటకు ప్రభుత్వం వారు వెసులుబాటు కల్పించిందని తెలిపారు. దీనికి గాను కేవలంనామమాత్రపు దరఖాస్తు రుసుం 50 రూపాయలను గ్రామ సచివాలయం నందు చెల్లించి సెప్టెంబర్ 30 వ తేది లోపు దరఖాస్తు చేసుకోనవలసినదిగా తెలిపారు. జాయింటు హక్కు దారులుగా ఉన్న భూములపై తరచూ వివాదాలు, రిజిస్ట్రేషన్ సమస్యలు, ప్రభుత్వం అమలు చేసిన పథకాల లబ్దిలో అడ్డంకులూ తలెత్తుతున్న నేపథ్యంలో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గత సంవత్సరంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను పరిశీలించి కొన్ని జాయింట్ ఎల్.పీ.ఎం.లను పరిష్కరించడం జరిగింది. జనవరి 2025 లో సబ్ డివిజన్ అప్లికేషన్ రుసుంను రూ.500 నుండి రూ.50 కనిష్ట సేవా చార్జిగా తగ్గించడం జరిగింది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో 319 గ్రామాలలో ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ డ్రైవ్‌ను సెప్టెంబర్ 30వ తేది వరకూ మాత్రమే వర్తించ నుంది. అందువలన రైతులు సెప్టెంబర్ 30వ తేదీ లోపల తమ జాయింటు భూములపై వ్యక్తిగత హక్కుల కోసం అవ సరమైన దరఖాస్తులు చేసుకోవలెను అని జాయిటు కలెక్టరు సూచించారు. ఈ సబ్ డివిజను డ్రైవ్ ద్వారా రైతులు తమ భూమి పై పూర్తి హక్కుతో వ్యవహరించగలుగుతారు, ప్రభ్వు పథకాల లబ్ది పొందగలుగుతారు, రిజిస్ట్రేషన్, రుణాలు పొందడం వంటి కార్య కలాపాల్లో సులభతరం అవుతుంది. ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం జాయింట్ పట్టాదారులకు స్పష్టమైన వ్యక్తిగత హక్కులు కల్పించడం, అందుకు గాను రెవెన్యూ సర్వే అదికారులు ఈ నెల 29, 30 వ తేదిల నందు సంబందిత గ్రామ సచివాలయంలో పై విషయంగా గ్రామ సభ నిర్వహించబడి జాయింట్ పట్టాదారు వద్ద నుండి ఆన్‌లైన్ సబ్ డివిజన్‌కు అర్జీలను స్వీకరిస్తారు. జాయింట్ పట్టాదారులు అందరూ గ్రామ సభ నందు హాజరై ఈ సదవకాసమును ఉపయోగించుకుని జాయింట్ పట్టాలను విభజన చేయించు కోవలసినదిగా కోరడమైనది. దీని వలన ప్రభుత్వ సంక్షేమ పతకములైన "అన్నదాత సుఖీభవ" "తల్లికి వందనం" ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులుగా గుర్తించబడుదురని తెలియపరచడమైనది. కావున పై అవకాసమును సద్వినియోగం చెసుకోవలసి ఉన్నదని జేసీ తెలిపారు.

# పెన్షన్‌ల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు

**- చిత్తూరు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పెన్షన్‌ల గూర్చి మాట్లాడే అర్హత వైసిపికి లేదని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. గురు వారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదండ యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి వృద్ధాప్య, వితంతు పెన్షన్‌ల విధానాన్ని తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని, ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా అత్యధిక పెన్షన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూడా టిడిపి కూటమి ప్రభుత్వానిదే నని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక దివ్యాంగుల పెన్షన్‌లపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో అనర్హులైన వారి పార్టీ కార్యకర్తలకు పెన్షన్లు కేటాయించి ప్రజాధనాన్ని ధ్రునియోగం చేశారన్నారు. 2024 లో మళ్లీ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వృద్ధాప్య వితంతు పెన్షన్లను ఒకేసారి నాలుగువేల రూపాయలకు పెంచి మొదటి తారీఖున ప్రభుత్వ అధికారులచే లబ్ధిదారులు ఇంటి వద్దకే తొలిరోజే 90 శాతం పెన్షన్ లను పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది దివ్యాంగులకు ఒకేసారి 6000 రూపాయలకు పెంచడం జరిగిందని, ఇక పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయల కు పెంచి ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి దక్కుతుంది. ఈ విలేకరుల సమావేశంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోపాల్ పాల్గొన్నారు.



# స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

**- స్మార్ట్ సిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఛైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 40 వ సమావేశం గురువారం జరిగింది. ఆన్లైన్ ద్వారా చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తుడా వి.సి. శుభం బన్సల్ పాల్గొనగా, నగరపాలక సంస్థ కార్యాలయం నుండి స్మార్ట్ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొన్నారు. పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. 6మెగా వాట్స్ సోలార్ ప్రాజెక్టు పరిశీలించి పిపిపి మోడ్ లో నిర్వహణ చేసేందుకు టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ ప్రాజెక్టు తో పాటు ప్రస్తుతం పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ ఇండిపెండెంట్ డైరెక్టర్స్ డాక్టర్ రామచంద్ర రెడ్డి, డాక్టర్. రమాశ్రీ,, ఇంజనీరింగ్ అధికారులు, స్మార్ట్ సిటీ అధికారులు పాల్గొన్నారు.



# నేడు, రేపు కుప్పం పర్యటించనున్న సీఎం చంద్రబాబు

**: జిల్లా కలెక్టర్**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆగస్టు 29 ,30 న కుప్పంకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఆగస్టు 29న బెంగళూరు విమానాశ్రమ నుండి బయలుదేరిసా 6.00 గం.లకు శాంతిపురం మండలం తుంసిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం శాంతిపురం మండలంలోని ముఖ్యమంత్రి గారి కడపల్లి స్వగృహమునందు ఆరోజు రాత్రి బస చేస్తారు,ఆగస్టు 30 ఉ. 10.00 గం.లకు కడపల్లె, శాంతిపురం మండలం నందు ఉదయం సమయంలో స్వగృహం నుంచి బయలుదేరి హంద్రీనీవా కాలువ పరమ సముద్రం గ్రామానికి ఉ. 10.30 గం. లకు గంగ హారతి కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉ. 11.15 గం. లకు పరమ సముద్రం చెరువు పక్కన గల బహిరంగ సభకు చేరుకుని, ఉ. 11.20 గం. లకు అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొని, ఉ. 11.50 గం. లకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం మ. 2.00 గం. లకు పారిశ్రామిక వేత్తలు మరియు ఇతర విశిష్టులతో సమావేశంలో పాల్గొని, మ. 3.45 గం. లకు రోడ్డు మార్గంలో బహిరంగ సభ నుంచి పరమ సముద్రం గ్రామం నందు గల హెలిపాడ్ వద్దకు చేరుకొని 3.55 గం. లకు హెలికాప్టర్ లో 4.40 గం. లకు బెంగళూరుకు చేరుకోవడం జరుగుతుందని ఆ ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తెదేపా మేనిఫెస్టో పార్టీ మహిళల కోసమే : ఎమ్మెల్యే గురజాల

**- సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయి**
**- ఉచిత బస్సుతో" మహిళా సాధికారిత**
**- చిత్తూరులో ఘనంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో మహిళల కోసమే.. తెలుగుదేశం పార్టీ మహిళల పార్టీ, నాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. మహిళలను మంత్రులను చేసింది, స్పీకర్ ను చేసింది తెలుగుదేశం పార్టీయే అని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "స్త్రీ శక్తి విజయోత్సవ సభ"ను గురువారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లోని మహిళలకు ఒక అన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మెజారిటీ పథకాలను మహిళల కోసమే, మహిళల పేరుతోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా.. సొంతంగా, స్వశక్తితో ఎదగాలనే గొప్ప ఉద్దేశంతో దీపం, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. స్త్రీ శక్తి పథకం అమలులో ముగ్గురు వ్యక్తులు కీలకపాత్ర పోషించాలని.. వారే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగానే.. అనేక ఇబ్బందులు ఉన్నా మహిళలకు ఉచిత ప్రయాణం సాధ్యమైందన్నారు.

నాడు ట్రోల్ చేశారు... అదే తేదీన పథకాన్ని అమలు చేశాం

మహిళలకు ఉచిత ప్రయాణం అని గత ఆగస్టు 15కు ముందు పోస్టర్లు వేశాను.. దాన్ని వైసిపి నాయకులు ట్రోల్ చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళింది. ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. గతంలో ఓం శక్తి భక్తులకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేశానని ఎంతో సంతోషించి నన్ను గుర్తు పెట్టుకున్నార న్నారు. ఈ సమావేశంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, సురేంద్ర కుమార్, భాజపా నాయకులు అట్లూరి శ్రీనివాసులు, చిట్టిబాబు ఇతర నాయకులు ప్రసంగించారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, దీపం పథకాల ద్వారా పొందిన లబ్ధిని పలువురు మహిళలు సభాముఖంగా వివరించారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, తెదేపా, భాజాపా, జనసేన నాయకులు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, మహిళా నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.





# శ్రీవారిని దర్శించుకున్న ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం మహారాష్ట్ర గవర్నర్ ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణ గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకోగా టీటీడీ బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు ,టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు .ఆలయ మహా ద్వారం నుండి ఆలయం లోనికి ప్రవేశించిన గవర్నర్ రాధాకృష్ణన్ ముందుగా స్వామివారి ప్రధానికి నమస్కరించి అనంతరం స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనతోపాటు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దర్శించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో టీటీడీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని



కోట్లను కోట్ల హిందువులు ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా శ్రీవేంకటేశ్వర స్వామివారు అందరిని దీవిస్తున్నారు.శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగింది.ప్రపంచంలోనే బలమైన దేశంగా భారతదేశం ఎదుగుతోంది అని తెలిపారు.

## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సీఎం సహాయనిధి చెక్కును కురివి కుప్పం గ్రామానికి చెందిన మిట్టపల్లి నాదమునిరెడ్డికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అందజేశారు. నాదముని రెడ్డి ఇటీవల చెన్నై ఆసుపత్రిలో చికిత్స చేసుకున్నాడు. అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రెండు లక్షల 62 వేల 900 వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే గురువారం అందజేశారు. చెక్కును అందుకున్న నాద ముని రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మాజీ టిడిపి అధ్యక్షులు మోహన్ మురళి, ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, టిడిపి నాయకులు చిరంజీవి నాయుడు, చంద్రబాబు నాయుడు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## రేణిగుంటలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు. పట్టణంలోని శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాటు చేశారు. అనంతరం వినాయకుడిని రష్ హాస్పిటల్ అధినేత,ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డిసిసిబి మాజీ అధ్యక్షుడు సిద్దగుంట సుధాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు కమిటీ సభ్యులు సుమన్,పవన్ పాల్గొన్నారు.



## నేడు నగర పాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం ఉదయం జరుగుతుందని మేయర్ ఎస్ అముద ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక కౌన్సిల్ సమావేశం మందిరంలో ఉదయం 10.15 గంటలకు జరిగే సమావేశానికి కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు హాజరు కావాలన్నారు.

## చెత్త ట్రాక్టర్లను అడ్డుకున్న పెరిటిపాడు గ్రామస్తులు

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో ప్రధాన సమస్య చెత్త నిల్వ చేసుకునే స్థలం. లేక జాతీయ రహదారికి అనుకొని ఉన్న మున్సిపాలిటీ స్థలంలో చెత్తను డంపింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే ఆ సమస్యకు పరిష్కార దిశగా సూళ్లూరుపేట మండలంలోని పెరిటిపాడు పరిసర ప్రాంతంలో పది ఎకరాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌కు స్థలం ఇవ్వడం జరిగింది. కానీ ఆ స్థలంలో చెత్త వేసేందుకు కుదరదని పెరిటిపాడు గ్రామస్తులు చెత్త తీసుకుని వచ్చిన ట్రాక్టర్లను గురువారం అడ్డుకున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ మొత్తం సేకరించిన చెత్తను మా గ్రామం ముందు తీసుకొచ్చి వేయడం ఎంతవరకు సమంజసం అని పెరిటిపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు.

## కుప్పం నియోజకవర్గ ప్రజలకు సబ్ డివిజనల్ పోలీస్‌ల విన్నపం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ అవసరాల నిమిత్తం సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో, ప్రస్తుతం శ్రీశైలం నుండి కుప్పం పరిధిలోని వరమ సముద్రం చెరువు వరకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటి ప్రవాహం కొనసాగుతూ ఉన్నది. ఇదే సమయంలో వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించబడిన వినాయక విగ్రహాల నిమజ్జనాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. అందువల్ల భక్తులు, ప్రజలకు తెలియజేయడమేమనగా మీరు ప్రతిష్టించిన గణేష్ విగ్రహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హంద్రీనీవా కాలువలో నిమజ్జనం చేయరాదు. కాలువలో నిమజ్జనం జరిపితే నీటి ప్రవాహం ఆగిపోవడం లేదా అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రమాదం ఉన్నది. కాబట్టి, దయచేసి ప్రజలందరూ మీ పరిసరాలలో ఉన్న చెరువులు, గుంతలు, బావులు వంటి సరియైన ప్రదేశాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని డి.ఎస్.పి పార్థసారథి తెలిపారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుని వినాయక నిమజ్జనాలు చేసుకొని, సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం గంగాధర్ నెల్లూరు మండలం వేల్కూరు గ్రామంలో హెచ్ ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో 7 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో దారుణ హత్య



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం మృతదేహం కలకలం రేపింది. అటుగా వెళ్లిన కొందరు గమనించి పోలీస్ వారికీ సమాచారం అందించారు.పోలీస్ వారు మృతదేహం ఉన్న ప్రదేశంకి వెళ్లి పరిశీలించారు.పోలీస్ వారికీ అందిన సమాచారం ప్రకారం మృతిచెందిన వ్యక్తి వెంకటగిరి రూరల్ గ్రామం అమ్మపాలెం కి చెందిన ఆటిపాక శివయ్య (25) అని తెలిసింది. ఇతను మంగళవారం సాయంత్రం నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు వెతుకుతునట్లు సమాచారం.గూడూరు డీఎస్పీ గీత కుమారి నేతృత్వంలో విచారిస్తున్న పోలీసులు. మృతిచెందిన వ్యక్తి వెంకటగిరిలో ఒక ఫోటోస్టూడియో నడుపుతున్నట్లు తెలిసింది.ఈ హత్య ఎవరు చేసారో, ఎందుకు చేసారో పోలీస్ విచారణ తరువాత తెలియాల్సింది ఉంది.

## ఐఐటీ లాప్టాప్‌ల దొంగల అరెస్ట్



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు ఐఐటి ఇన్స్టిట్యూట్‌లో లాప్టాప్‌లు అపహరించిన ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేశారు. తమిళనాడు రాష్ట్రం, తిరువారూరు జిల్లా, పులివెలం గ్రామం లో డోర్ నెంబర్ 264/ఏ లో నివసించు తమిళ్ సెల్వన్ (28), తండ్రి పేరు లేట్ కన్నన్, తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూర్ జిల్లా, డోర్ నెంబర్ 874 అన్నానగర్, స్వామి శెట్టిపాలెంలో నివసించు వీరాస్వామి గణేషన్(34) తండ్రి పేరు లేట్ వీరాస్వామి కలిసి ఏర్పేడు ఐఐటి ఇన్స్టిట్యూట్లో 15 లాప్టాప్ లు, 3 మొబైల్ ఫోన్లు, మొత్తం సుమారు 8,00,000- విలువ గల వస్తువులను అపహరించారు. వీరిని 27/08/2025 తేదీన ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.శ్రీకాంత్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ రెడ్డి. సిబ్బంది నేతృత్వంలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో మంజునాథ హోటల్ వద్ద మొదటి ముద్దాయి తమిళ్ సెల్వన్‌ను సాయంత్రం 6:30 గంటలకు అరెస్టు చేశారు. అనంతరం రెండవ ముద్దాయి వీరా స్వామి గణేషన్‌ను 8:30 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్ ముందు అరెస్టు చేశారు. మొదటి ముద్దాయి తమిళ్ సెల్వంపై తొమ్మిది కేసులు ఉన్నాయి. ఇప్పటివరకు ఇతను నాగపూర్, బెంగళూరు, చెన్నై, పాండిచ్చేరి, రాజస్థాన్ ఐఐటి కాలేజీలలో సుమారుగా 500 ల్యాప్టాప్‌లు దొంగతనం చేసి ఉన్నాడు. వాటిని సదరు పోలీస్‌స్టేషన్ వాళ్ళు ఈ ముద్దాయిని అరెస్టు చేసి రికవరీ చేశారు. ఆ కేసులు వివిధ కోర్టుల్లో నడుస్తున్నాయి. ఈ కేసును చాలా తక్కువ సమయంలో, ఎంతో చాకచక్యంగా ఛేదించిన ఏర్పేడు పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీకాంత్‌రెడ్డిని, వారి పోలీసు బృందాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ రవిమనోహర్ ఆచారి అభినందించారు.

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కి స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమల పర్యటనకు విచ్చేసిన ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి రేణిగుంట విమానాశ్రయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బిడి బాలాజి, డాక్టర్ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు యతేందర్ రెడ్డి, రమణారెడ్డి, మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు కూనాటి నాగరాజు, ఏడం కృష్ణయ్య, భగర్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప , సిద్ధూ రాయల్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ యుగంధర్, రవి రాయల్ తదితరుల పాల్గొన్నారు.

## ఇది కాలువ కాదు.. నారాయణపురం ప్రధాన రహదారి

**- స్పందించని సచివాలయం సిబ్బంది**



**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని నారాయణపురం గ్రామంలో రోడ్లు పరిస్థితి అద్వానం పేరుకు మాత్రం మండలంలో అతి పెద్ద పంచాయతీ, చినుకు పడితే చిత్తడే అనే విధంగా రహదారులు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రస్తుత ఉమ్మడి ప్రభుత్వంలో ఎమ్మెల్యే సమస్యలపై దృష్టి సాధించాలని అధికారులకు పదేపదే చెబుతున్న ఉన్న సమయంలో సరే సార్... ఎస్సార్.. చేస్తాం సర్ అని సమావేశంలో చెప్పడం తప్ప పంచాయతీల వైపు కన్నెత్తి చూడడం లేదు అని స్థానికులు వాపోతున్నారు. ఎమ్మెల్యే సమీపంలో ఉన్న గ్రామంలో పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో ఉండే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రజా ప్రతినిధులు పర్యటనలు ఉందంటే రేయంబవులు పనులు చేసి సిద్ధం చేసే అధికారులు ప్రజల కష్టాలు పట్ల అంటూ ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ఇంకా మొదలు కాలేదు కొద్దిపాటి వర్షానికి రోడ్లు ఇలా కాలువలా దర్శనం ఇవ్వడంతో ద్విచక్ర వాహనదారులు , రోడ్డుమీద నడిచేవారు హౌరా ఇదేనా రోడ్డు అని హేళనగా మాట్లాడుతున్నారు. ఇకనైనా అధికారులు నారాయణపురం గ్రామంలో రోడ్ల పరిస్థితి పర్యవేక్షించాలని సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి సిసి రోడ్లు నిర్మంచాలని, హరిజనవాడలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ మండలంలో గురువారం బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్మ కొత్తూరు, మాధవమాల, పోలి, ఊరందరు గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నేరుగా బాధితుల ఇంటికే వెళ్లి ఇచ్చిన బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు ఆహార పంపిణీ



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) రాజేశ్వర రావు మానవత్వానికి నిదర్శనంగా ఒక ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పండుగ రోజున ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల చిన్నపిల్లలు, పేదలకు ఆహారపదార్థాలు, అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ "వినాయకుడి పండుగ రోజు పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడడం నాకు ఎంతో ఆనందం కలిగించింది. పండుగ అనేది మన కుటుంబం వరకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరితో పంచుకోవాలి. చిన్నపిల్లలకు ఆకలి లేకుండా చేయడం నిజమైన పండుగ సంబరమని భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. .

## రేపు జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30వ శనివారం ఉదయం, 8 గంటల నుంచి బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో భారీ జాబ్ మేళా జరగనుంది. శ్రీసిటీ, తిరుపతి, చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీల్లో 400కు పైగా ఖాళీల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ లేదా పీజీ చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు సైట్లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 29 తేదీ శుక్రవారం స్పాట్ రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించామని, మరిన్ని వివరాలకు ఈ కింది 7993024898, 99888 53335 నంబర్లను సంప్రదించాలన్నారు.

## క్రీడా ప్రతిభలో హ్యాట్రిక్ సాధించిన వడమాల పేట బాలుర పాఠశాల

**- వ్యాయామ ఉపాధ్యాయుడుకు అభినందనలు**



**పుత్తూరు(వడమాల పేట) మేజర్‌న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్' అవార్డులలో వరుసగా మూడవసారి వడమాల పేట పిఎం శ్రీ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతి జిల్లా నుండి ఆ విద్యా సంవత్సరంలో పాఠశాలల క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఐదు పాఠశాలలకు 'స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ 'అవార్డులను ప్రధానం చేస్తారు. 2024- 25 విద్యా సంవత్సరానికి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడమాలపేట 57 మంది రాష్ట్రస్థాయిలో ఒక విద్యార్థి జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరచడం ద్వారా 222 పాయింట్లు సాధించి మూడవ స్థానాన్ని దక్కించుకుంది. గతంలో 2022-23 విద్యా సంవత్సరంలో 97 పాయింట్ లతో ఐదవ స్థానంలో నిలిచి, 2023-24 విద్యా సంవత్సరంలో 178 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. వరుసగా మూడు విద్యాసంవత్సరాలలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు (క్రీడా ప్రతిభ అవార్డు) జాతీయ క్రీడా దినోత్సవం 2025, ఆగస్టు 29న అందుకోవడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు కరుణానవనీతం తెలిపారు. అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ రాజును అభినందించారు.

# వినాయకుని నిమజ్జనంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విఘ్నాలను తొలగించే వినాయక చవితి వేడుకలను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారని, నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం సాయంత్రం కట్టమంచి చెరువు వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నగరపాలక అధికా రులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మట్టి వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నగరానికి సంబంధించి కట్టమంచి చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి నగరపాలక సంస్థ, పోలీసులు, గణేష్ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. వినాయక విగ్ర హాల నిమజ్జనం కోసం ఎన్టీఆర్ జలాశయం నుంచి నీటిని పంపు చేసినట్లు చెప్పారు. ప్రజలు, యువత తగిన జాగ్రత్తలతో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం కమ్మపల్లి పంచాయతీలో చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా చినబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ అని ఊదర గొట్టి ప్రజలను మభ్యపెట్టి ఆ వాహనాలు నెలకు ఒక పర్యాయం ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు రేషన్ సరుకులు కోసం అల్లాడి పోయేవారని, ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం లో వయోవృద్ధులకు నేరుగా ఆయా గ్రామాలలో లబ్దిదారులకు అందజేస్తున్నామని, అదే విధంగా రేషన్ డీలర్లు దగ్గర నెల ఒకటవ తేదీ నుంచి 15 వతేదీ వరకూ సెలవు రోజులలో కూడా అందజేస్తున్నామని తెలిపారు. గతంలో రేషన్ కార్డులలో ఫోటోలు ఉండేవని, ఆస్థానంలో అవి రద్దు చేసి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సురేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడు, పాలడుగు మధుసూదన్, భక్తవత్సలం నాయుడు, ఇంగయ్య, గుర్రం గౌతమ్, రావిళ్ళ కిరణ్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, విఆర్ఓ ప్రదీప్, డీలర్ చిత్తూరు మాధురి తదితరులు పాల్గొన్నారు.

# గుంటిపల్లెలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంటిపల్లెలో గ్రామంలో ఎంపీపీ హేమలత రెడ్డి నిధులతో బుధవారం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను చిత్తూరు మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా జ్ఞానేంద్ర రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాసముద్రం సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు వందలాది మంది కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. జ్ఞానేంద్ర రెడ్డి కేక్ కట్ చేసి సురేష్ రెడ్డికి తినిపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహాసముద్రం సురేష్ రెడ్డి, గోవిందరెడ్డి, చక్రవర్తి నాయుడు, నవీన్ కుమార్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, లోకేష్ రెడ్డి, దూది శంకర్, దేవరాజులు రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శివలింగం, భూపతి నాయుడు, చెన్నకేశవులు నాయుడు, అనిల్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు కోడిపందెంరాయళ్ల అరెస్ట్

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** కోడిపందాలు ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ బుటకపల్లి మురుకు గుంట కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే వెళ్లి దాడి చేయగా కోడిపందాలు ఆడుతున్న రామ్మూర్తి, ఆనందను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు ,రూ 1800 లు స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ మొబైల్ ఏటీఎం ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** నేటి డిజిటల్ యుగంలో గ్రామీణ, పట్టణ ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలు మరింత చేరువ చేయడం కోసం కుప్పంలో జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ మొబైల్ ఏటీఎం ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఏటీఎం ప్రారంభంతో గ్రామీణ ప్రజలు నగదు ఉపసంహరణ, డిపాజిట్, బ్యాలెన్స్ చెక్ వంటి సేవలను తమ ప్రాంతంలోనే సులభంగా పొందగలరని.. వారి సౌకర్యం కోసమే బ్యాంక్ మొబైల్ ఏటీఎం ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, చిత్తూర్ డిసిసి బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్, సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, కౌన్సిలర్లు జాకీర్ అహ్మద్, ఎం ఆర్ సురేష్‌లు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులతో కలిసి పాల్గొన్నాను.

# ఆరుగురు గంజాయి విక్రయిదారుల అరెస్ట్ : డీఎస్పీ చెంచు బాబు

**- నిందితుల వద్ద నుంచి 11 .60కిలోల గంజాయి స్వాధీనం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాపం చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎస్పి చెంచు బాబు తెలియజేశారు. నాయుడుపేటలోని డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి నాయుడుపేట - చెన్నై జాతీయ రహదారి సమీపంలో ఉన్న శ్రీనివాసపురం అటవీ ప్రాంతంలో గంజాయి ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 2.50 లక్షల విలువచేసే 11.50 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో జాన్ బ్లస్సన్, వినోద్, హర్షవర్ధన్, శ్రీకాంత్, సెల్వం, రాకేష్ అను ఆరు మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయి అక్రమార్కులపై నిగా పెట్టి గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెడుతున్నట్లు తెలిపారు. దర్యాప్తులో జాన్ బ్లెస్సన్ పై గతంలో కూడా గంజాయి కేసులు నమోదు ఉన్నాయని.. ప్రస్తుతం కూడా బయట ప్రాంతం నుంచి గంజాయిని తీసుకువచ్చి నాయుడుపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో యువ తకు సరఫరా చేస్తున్నట్లు తేలిందని. మరల ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. విద్యా ర్థులు, యువత గంజాయి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు సన్మార్గంలో నడిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అక్రమ గంజాయి, మా దకద్రవ్యాలు సరఫరా చేసినా, అ మ్మినా, ఎవరైనా వినియోగించినా ఉపేక్షించేది లేదన్నారు. కాగా తల్లి తండ్రులు, కాలనీ పెద్దలు పోలీసు లను సమాచారము ఇవ్వాలని, వా రి వివరాలు గోప్యంగా ఉంచుతా మని నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశా ల మేరకు మాద కద్రవ్య వినియో గంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపా దంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని, గంజాయి, సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే, వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

# అమెరికా మంత్రిని సన్మానించిన రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** అమెరికా లో మూడు శాఖలకు మంత్రిగా పనిచేస్తూ 24 జిల్లాల కమిషనర్ గా ఉంటూ స్వగ్రామానికి విచ్చేసిన లంకెల బద్రీనాద్ గురువారం తిరుపతి రవాణా శాఖ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా వారికి రవాణాశాఖ అధికారులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లంకెల బద్రీనాథ్



మాట్లాడుతూ తాను ట్రాన్స్పోర్ట్ ఇంజనీరింగ్‌లో స్పెషలైజేషన్ అని తెలియజేస్తూ రవాణా శాఖ విధివిధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. రహదారులన్నీ రవాణా శాఖ పరిధిలో ఉన్నవా లేవా అనే అంశం మీద కూడా చర్చించారు. రవాణా శాఖ, జాతీయ రహదారులు, పోలీస్ శాఖ వారు స్థానిక మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేస్తే రహదాల నిర్మాణంలో నూతన అంశాల ప్రతిపాదన చేసేదానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. గతంలో ఉన్న రహదారుల కంటే చాలా మెరుగైన రహదారుల నిర్మాణం ప్రస్తుతం కనిపిస్తోందని అమెరికా మంత్రి లంకెల బద్రీనాథ్ హర్షం వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా తిరుపతి రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ స్థానికంగా రవాణా శాఖ చేసే వాహన తనిఖీల గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికా నాజ్, పరిపాలన అధికారులు విజయ్ కుమార్ విజయ ప్రశాంతి పాల్గొన్నారు.

# శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమచే కంప్యూటర్లు వితరణ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో స్థానిక ఐమాప్ పరిశ్రమ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా పుత్తూరు మండలంలోని పిల్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు 7.5 లక్షలు విలువచేసే 15 కంప్యూటర్లు వితరణ ఇచ్చింది. గురువారం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయుజో ఇవామీ ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ కు అందజేశారు. ఐమాప్ సి ఎఫ్ ఓ హరిహరన్, హెచ్ఆర్ మేనేజర్లు రాజీవ్, సుప్రియ, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి సురేంద్ర కుమార్ పాల్గొన్నారు. కంప్యూటర్లు వితరణ పట్ల కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఐమాప్ యాజమాన్యానికి, శ్రీసిటీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బెంగళూరు తిరుపతి హైవేపై రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు మృతి, ముగ్గురికి గాయాలు**



**పూతలపట్టు, మేజర్ న్యూస్:** మండలంలోని మిట్టూరు సమీపంలో ఉన్న తిరుమల డైరీ వద్ద అతివేగం తో డివైడర్‌ని కారు ఢీ కొని ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు వివరాల మేరకు బెంగళూరు నుండి తిరుపతికి వెళుతున్న కారు అతివేగంలో అదుపుతప్పి డివైడర్ ఢీకొంది ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తులని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూతలపట్టు సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కు సన్మానం



కె వి బి పురం మేజర్ న్యూస్: రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కోలా ఆనంద్ ఎన్నికైన సందర్భంగా ఆనంద్ కు కే వి బి పురం మండల బిజెపి నేతలు హృదయపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నూతన ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ను కేవీబీ పురం మండల అధ్యక్షుడు నాలి బాబు యాదవ్ ,ప్రధాన కార్యదర్శి ఎం అభిరామ్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రంలో కార్య కర్తలు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రెడ్డి అండ్ రెడ్డి కాలనీ శ్రీ వరసిద్ధి వినాయక ఆటో స్టాండ్ యూనియన్ ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పి. భువన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్ షణ్ముగం, రమణ, దుర్గ ఆటో రమణ, సర్వేశ్వర రావు, రఫి, కన్నయ్య, కోడూరు బాలసుబ్రమణ్యం, చిన్నప్ప పాల్గొన్నారు.

# నేతాజీ నగర్‌లో వినాయక చవితి వేడుకలు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుచా నూరు పంచాయతీ పరిధిలోని నేతాజీ నగ ర్లో వెలసిన విజయ గణపతి ఆలయంలో బుదవారం వినాయక చవితి వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో బీజేపీ మహిళా నాయకురాలు యం. పుష్ప రెడ్డి నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు. సనాతన హిందూ ధర్మ ప్రతినిధి పుష్ప,ముని రామ్ రెడ్డి దంపతులు చొరవచూపి వినాయక చవితి రోజున ఈ ఆలయాన్ని ప్రారంభించారు. దీంతో స్థానిక నేతాజీ నగర్ వాసులు సంతోషం వ్యక్త పరుస్తున్నారు. పలువురు పుష్ప, మునిరామి రెడ్డి దంతులను అభినందించారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలి : విప్ శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో 3 రోజులు బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో అత్యధిక టెక్నాలజీతో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. 30న కుప్పం ఏరియా ఆసుపత్రి, 31న రామకుప్పం పీహెచ్ సి, సెప్టెంబర్ 1న శాంతిపురం పీహెచ్‌సి లలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తారని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యానికి
మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూర్య పత్రిక ప్రతినిధులకు,
సిబ్బందికి సూర్య తెలుగు దినపత్రిక 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
పత్రిక రంగంలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని కైవసం
చేసుకున్న నేటి దినపత్రిక సూర్య పత్రిక మరింత ఎదిగి ప్రజలకు
ప్రభుత్వానికి వారధిగా మరిన్ని సేవలు అందించాలని
మనసారా కోరుకుంటూ...

మీ..

**పి. మహేష్‌బాబు,** మేనేజింగ్ డైరెక్టర్.
**శ్రీ వెంకట సాయి గ్రానైట్స్** మరియు
**స్టోన్ క్రష్, ( ఎస్‌వివిఎస్ ), చిత్తూరు**
రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ అసోసియేషన్



## శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో వినాయక చవితి సందర్భంగా శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయ కులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతా లలో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 11 సంవత్సరాలుగా శ్రీకాళహ స్తిలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తూ పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. భక్తులందరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించి, పర్యావరణాన్ని కాపాడే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని, రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, జనసేన పార్టీ తరపున ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, నాయకులు కుమార్,మాధవ మహేష్, గరికపాటి చంద్రశేఖర్, విజయ్,ఈర్ల చిరంజీవి, సురేష్, రాఘవ, మోహన్, లీలదర్, వీరామహిళా కవిత తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీలో 7 సిద్ధాంతాలలో చాలా ముఖ్యమైనటువంటి సిద్ధాంతం పర్యావరణాన్ని పరిరక్షించడం, ఈ సిద్ధాంతం ఆశయ సాధన కోసం వినాయక చవితి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా మట్టి వినాయకుడిని పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలపడం జరిగింది. రసాయనాలు కలిగినటువంటి వినాయకుడిని పూజించడం వలన నిమజ్జనం కోసం చెరువులలో, నదులలో, సరస్సులో, వేయడం వలన నీటి కాలుష్యం, భూమి కాలుష్యం జరిగి జలచరజీవులు నశించిపోతున్నాయని ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి. కొణిదెల పవన్ కళ్యాణ్. మాకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, ఆయన ఆశయ సాధన కోసం పర్యావరణాన్ని రక్షించడం కోసం ఈరోజు మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.

గణపతికి ప్రత్యేక అభిషేకాలు చేసిన దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో వినాయక చవితి సందర్భంగా జ్ఞాన సిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు, నవగ్రహ హెూమము, గణపతి హెూమం శాస్త్రోకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం స్వామికి ఏర్పాటు చేసిన ప్రత్యేక హెూమంలో పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జలకం కిషోర్, మధు, కుప్పయ్య, కనపర్తి తిరుపాల్, రూపేష్, ఆవులపాటి శ్రీనివాసులు, పూడి రవి, మొగరాల గణేష్, జలగం సందీప్, కనపర్తి హరికృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 31న ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి మహెూత్సవం

### - సెప్టెంబరు 1 నుండి 10వ తేదీ వరకు హరికథ వైభవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** హరికథా పితామహునిగా వినుతికెక్కిన మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస 160వ జయంతిని పురస్కరించుకుని ఆగష్టు 31వ తేదీ తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో జయంతి మహెూత్సవం వైభవంగా జరుగనుంది. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా సెప్టెంబరు 1 నుండి 10వ తేదీ వరకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ కళాకారులకు " హరికథ వైభవం " పేరిట శిక్షణ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమం వారి నైపుణ్యాలను మెరుగు పరచుకునేందుకు ఉపయోగపడనుంది. ఎంపిక చేసిన 180 మంది హరికథకులకు తిరుపతి శ్వేత భవనంలో ఉచితంగా శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక నెలలో 30 మందికి పదిరోజుల చొప్పున 6 నెలల పాటు శిక్షణ జరుగనుంది. హరికథలో ప్రవేశమున్న వారు వారి నైపుణ్యాలను మరింతగా మెరుగు పరచుకునేందుకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని హిందూధర్మ ప్రచార పరిషత్ కోరుతోంది. హరికథ యందు ఇదివరకే ప్రవేశం ఉన్నవారు మాత్రమే నమోదుకు అర్హులు. శిక్షణ కోసం వచ్చిన కళాకారులకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తారు. శిక్షణ అనంతరం "హరికథ పత్రం" అందిస్తారు. ఇందులో భాగంగా ఆగస్టు 31వ తేదీ ఉదయం 9 గంటల నుండి హరికథ ప్రాశస్త్యము, హరికథ – ధర్మ ప్రచారం, ఆదిభట్ల నారాయణదాసు జీవిత విశేషాలు, ప్రముఖ కళాకారులతో హరికథాగానం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కాగా ఈ నెల 31వ తేదీన ఉదయం 8.30 గంటలకు ఎస్వీ సంగీత కళాశాల ప్రాంగణంలోని ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, బృందగానం నిర్వహిస్తారు.నారాయణదాసవర్యులు 1864, ఆగస్టు 31వ తేదీన విజయనగరం జిల్లా అజ్జాడ గ్రామంలో శ్రీలక్ష్మీనరసమాంబ, వేంకటచయన దంపతులకు జన్మించారు. సంగీత, సాహిత్యాల్లో బాల్యం నుంచే ఈయన అద్భుతమైన ప్రతిభాపాటవాలు ప్రదర్శించేవారు. పోతన భాగవత పద్యాలు, ఇతర శతక పద్యాలను ఐదేళ్ల ప్రాయంలోనే అవలీలగా వల్లించేవారు. ఉపమాన ఉపమేయాలను పోషించడంలో నారాయణదాసవర్యులు కాళిదాస మహాకవికి సమానమైనవారు. ఈయన సావిత్రిచరిత్ర, జానకీశపథం, భక్తమార్కండేయ చరిత్ర, రుక్మిణీ కల్యాణం హరికథా వ్మాయం తదితరాలు ఏకకాలంలో ఐదు విధాల లయలను ప్రదర్శించడం ఈయనకే సాటి. ఈయనకు పంచముఖేశ్వర అనే బిరుదు ఉంది. సంగీత, సాహిత్యాలను సరితూచిన త్రాసు నారాయణదాసు అని తిరుపతి వేంకటకవులు, శ్రీశ్రీ లాంటి మహానుభావులు కొనియాడారు.

## వాడవాడలా వినాయక చవితి వేడుకలు



**కార్వేటినగరం(మేజర్ న్యూస్):** మండలంలో గురువారం వినాయక చవితి వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఉదయం అన్ని గ్రామాలలో యువత వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. పచ్చ తోరణాలతో కట్టి వినాయక విగ్రహాలకు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలకు వివిధ రకాలైన పండ్లు పూలు రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేద పండితులు నడుమ వినాయకుని అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఆన్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పరిధిలో ఉన్న ఇండ్లలో వినాయకుని ప్రతిమలు ఏర్పాటుచేశారు. వివిధ రకాల పిండి వంటకాలు తయారుచేసి నైవేద్యం సమర్పించారు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామాల్లోని వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయకుల ను దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. పిల్లలు కేరింతలు మధ్య సాయంత్రం బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ బాడ్ వాయిదాలతో టపాసులు పేలుస్తూ విగ్రహాలను ప్రతిష్ట ఏర్పాటు చేశారు. సిఐ హనుమంతప్ప, ఏఎస్ఐలు ఎలుమలై రెడ్డి, గోవింద్ స్వామి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని సూరవారిపల్లి గ్రామ సమీపంలో ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వున్న సురభి గో సంరక్షణశాల లో పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈరోజు ఘనంగా చవితి వేడుకలు జరిగాయి. ఉదయం ఓంకార గణనాథుడికి అభిషేకలు ప్రత్యేక పూజలు చేశారు తదుపరి నైవేద్యాలు మంగళ హరతులు ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులను అందించాలని, ప్రజలందరినీ చల్లగా చూడాలని, విఘ్నాలు రాకుండా చూడాలని విఘ్నేశ్వరుడిని ఈ సందర్భంగా ప్రార్థించారు.గణపతి పూజా కార్యక్రమం ఐన తరువాత భజన అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవా ఫౌండేషన్ సభ్యులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు మణికి మాతృ వియోగం..


**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలంకు చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు టి.మణికి మాతృ వియోగం కలిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి



హర్షిత్ రెడ్డి గురువారం గంగిరెడ్డి పల్లిలోని మణి ఇంటికి చేరుకుని ఆయన తల్లి తంజావూరు లక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, రామచంద్రపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, డివిజన్ పార్టీ కార్యాలయం అధ్యక్షులు యం. భాస్కర్ రెడ్డి, పి.వి పురం పంచాయతీ కన్వీనర్ భాస్కర్ రాయల్ లు వున్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు


**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**



కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయి బాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతో వినాయక చవితి వేడుకలు

**పూతలపట్టు, మేజర్ న్యూస్:**



పూతలపట్టు మండలంలో పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహింస్తున్నారు ప్రతి గ్రామంలో వినాయక స్వామి విగ్రహాలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారు ఆశీస్సులు తీసుకుంటున్నారు. హిందూ సాంప్రదాయంగా పలు గ్రామాల్లో స్వామి వారి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించి తమ భక్తుని చాటుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో వినాయక స్వామి నిమజ్జనం మూడు రోజులు,ఐదు రోజులు, తొమ్మిది రోజులలో నిమర్చన కార్యక్రమం నిర్వహిస్తామని స్థానికులు చెబుతున్నారు.



## శ్రీ విద్యాగణపతి సేవ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### - 31 మంది యువత రక్తదానం
### - యువకులను అభినందించిన లయన్స్ క్లబ్ మహేష్

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని శ్రీ విద్యాగణపతి సేవ సంఘం కుప్పం యువత చే రక్తదాన శిబిరంను గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ విద్యాగణపతి సేవ సంఘం కుప్పం సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ చే గణపయ్యను ప్రతిష్టించిన ఆవరణంలో కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి, పి ఈ ఎస్ హాస్పిటల్ వారిచే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిభిరానికి 31 మంది హాజరయి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో రోజుకు సుమారు 12,000 మంది రక్తం దొరకక చనిపోతున్నారని, ఇలాంటి సందర్భంలో యువత ముందుకు వచ్చి ఈ వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా రక్తదానం చేయడం నిజంగా ఆ దేవుని ఆశీసులు పొందగల సాయం అని యువకులను అభినందించారు. అలాగే పాల్గొన్న దాతలకు టీ షర్ట్స్, సర్టిఫికెట్స్ ఇచ్చి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డా .హరిప్రియ , డా జనని, డా . నీలిమ లయన్స్ క్లబ్ సభ్యులు డా . వరదరాజులు , వీఆర్వో లు వెంకటేష్ , ప్రసాద్ మరియు శ్రీ విద్యాగణపతి సేవ సంఘం సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీద సిండికేట్ కేఫ్ అండ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని గోమతి సెంటర్ వద్ద నూతనంగా ప్రారంభమైన సిండికేట్ కేఫ్ అండ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి సులూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయ శ్రీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. గురువారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ శ్రీ రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యం ఆమెకు ఘన స్వాగతం పలికింది. రెస్టారెంట్ నిర్వాహకులు ఆమెకు శాలువాలతో సత్కరించి, పూలబాట వేసి గౌరవించారు. కేఫ్ మరియు రెస్టారెంట్ యొక్క అంతర్గత అలంకరణ మరియు వంటకాల గురించి ఎమ్మెల్యే ప్రశంసలు కురిపించారు. విభిన్న రుచులతో కూడిన వంటకాలను అందించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు నెలవల రాజేష్, పార్థసారథి, ఉయ్యాల ప్రవీణ్, పసల గంగా ప్రసాద్, మైలారి రాజశేఖర్, రెస్టారెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## దేవరమీట్టలో రేషన్ కార్డులు పంపిణీ

### - తెలుగుదేశం నాయకులు నెమళ్ళూరు బుజ్జి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ దేవరమిట్టలొ శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ సెక్రెటరీలు,రేషన్ షాపు డీలర్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ముఖ్య అతిధిగా పాల్గొని కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు అధునాతనంగా నూతన సాంకేతికతతో రూపొందించ బడ్డాయని తెలిపారు. ఎటువంటి రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా ప్రభుత్వ గుర్తులో కొత్త రేషన్ కార్డులు ముద్రించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదర్శంగా నిలబడ్డారు. ఈ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో సెక్రెటరీలు మునిక్రిష్టా రెడ్డి, సునీల్ రేషన్ డీలర్లు శీన, రఘు తెలుగుదేశం కార్యకర్తలు శివ, లోకేష్, కేశవ, రవి తదితరులు పాల్గొన్నారు.



# 2025 డీఎస్సీ సెలక్షన్ లిస్ట్‌ను ప్రకటించండి

### - ఎస్ టి యు నాయకుల డిమాండ్




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2025 డీఎస్సీ సెలక్షన్ లిస్ట్ ను ప్రకటించాలని ఎస్ టీ యు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరం లోని స్థానిక మురుకం బట్టు సమీపంలో గల అపోలో యూనివర్సిటీ, ఎస్ వి ఇంజినీరింగ్ కాలేజ్ల నందు జరుగుతున్న డిస్సీ 2025 ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక కాబడి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు వచ్చిన నూతన ఉపాధ్యాయులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టీ యు చిత్తూరు జిల్లా శాఖ పక్షాన ఆత్మీయ స్వాగతం తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు ఎన్ ఆర్ మదన్ మోహన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ డీస్సీ లు జరిగే ప్రతి సందర్భంలో పాఠశాల విద్యాశాఖ రాత పరీక్ష ఫలితాలు ప్రకటించి మెరిట్ జాబితాలను ప్రకటించేదని, తదుపరి ఆయా జిల్లా విద్యాశాఖల ద్వారా సెలక్షన్ జాబితాలను ప్రకటించేదని దీని ద్వారా క్యాటగిరి వైజ్ జనరల్ , రిజర్వేషన్ తదితర కేటగిరీలలో ఎన్ని మార్కుల వరకు కటాఫ్ తెలిసేదని, కానీ ప్రస్తుతం పాఠశాల విద్యాశాఖ నేరుగా అభ్యర్థులకు కాల్ లెటర్ మెసేజ్లు పంపుతుండడం ద్వారా కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడిందని కాల్ లెటర్లు రాకుండా మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులు కూడా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రాలకు వచ్చి తమకు కాల్ లెటర్ మెసేజ్ లు రాలేదని గందరగోళానికి గురవుతున్నారని, కావున వెంటనే రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రతి జిల్లాకు సంబంధించి డిస్సీ సెలక్షన్ లిస్ట్ లను విడుదల చేయాలని డిమాండ్ .ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు గుణశేఖరన్ డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో సుమన్ పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, గౌడ జాతి ముద్దుబిడ్డ, ప్రముఖ సినీ హీరో తల్వార్ సుమన్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఎస్వీయూ ప్రధాన వారం వద్ద సుమన్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్సూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, ప్రకృతి డెవలప్మెంట్ అధినేత




శ్రీనివాస్ రావులు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటుడు సుమన్ ఆధ్యాత్మిక చిత్రమైన అన్నమయ్య చిత్రంలో శ్రీవారి పాత్రలో అద్భుతంగా నటించి ఆయన అభిమానులను మెప్పించారన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సినీ నటులు సుమన్ తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుంటూ ఆధ్యాత్మిక చిత్రాలలో నటించి ఆ పాత్రలకు న్యాయం చేశారన్నారు. నారాయణ గౌడ్ మాట్లాడుతూ సుమన్ తమిళనాడులో పుట్టి తెలుగులో నటించి ప్రజాభిమానాన్ని సంపాదించడం ఆయన నటనకే నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజలకు సేవ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ యాదవ్, మణికంఠ, కోదండరామిరెడ్డి, డాక్టర్ నాగరాజు, రవికుమార్, గౌడ సంఘం నాయకులు రాజశేఖర్ గౌడ్, నారాయణస్వామి గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, ఉదయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## మోక్ష గణపతి ఆలయంలో పదవ వార్షికోత్సవ సంబరాలు

### - పాల్గొన్న ఆలయ నిర్మాణదాత లక్ష్మీపతి రాజు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం శెట్టిపేటలో గల శ్రీ మోక్షగళపతి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆలయ నిర్మాణ దాత మాదిరాజు లక్ష్మీపతి రాజు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరిగాయి వినాయకుని మంచి గిరాకీ ఏర్పడింది వేలంపాటలో గ్రామానికి చెందిన లోకేష్ రూ 1.60 లక్షలు హెచ్చుగా పాడిన దక్కించుకున్నారు అదేవిధంగా స్వామివారి మెడలో ఉన్న పలు తినబండారాలు శాతం రూ 30 వేల వరకు వేలంలో పాడి దక్కించుకున్నారు అంతకుముందు ఉదయం నుంచి వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి విశేషాలు



అభిషేకము అలంకరణ రావించారు అనంతరం మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించి పంచాయతీలోని సె ట్టిపేట ఎర్ర గంగానపల్లి కొత్త ఇండ్లు మేకల చెన్నేపల్లి ముదిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో స్వామివారి ఊరేగించారు ఈ ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు రాత్రంతా భక్తులు జాగారం నుండి స్వామివారి కి ముడుపులు చెల్లించారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.







## సిఎం సహాయక నిధి పంపిణీ

**తొట్టంబేడు మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలు మేరకు కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బొజ్జల బృందమ్మ చేతులు మీదగా డోర్ టు డోర్ చెరి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనతనేరి, చిన్న సింగమాల, లింగమ నాయుడు పల్లిలో ఉన్న బాధితులకు చెక్కులను ఇవ్వడం జరిగింది. చెక్కులు పొందిన బాధితులు సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేసి, ఈ సీఎం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు, తొట్టంబేడు మండలం సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు. యూనిటీ ఇన్చార్జులు లెక్కలు మురళి నాయుడు, జి శంకర్ నాయుడు, అడ్వకేట్ కమల్ , క్లస్టర్ ఇంచార్జ్ కొన్నలి రమేష్ ,కొనతనేరి పంచాయతీ సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, చిన్న సింగమల పంచాయతీ సర్పంచ్ మేకల మాధవి, మల్లీశ్వరి అమ్మగారు, గంధం శీను ,భూతి ఇన్చార్జి గుర్రప్ప, కమల్నాథ్ ,సునీల్ పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రిని కలిసిన మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు



**ఓజిలి, మేజర్ న్యూస్** అమరావతి సచివాలయం లో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మర్యాద పూర్వకం గా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం లతో కలిసి ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఏం విజయ్ ఎలా ఉన్నావ్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. మండలలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సీనియర్ నాయకులు తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి తిరువూరు సుధాకర్ రెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చ మాధవ్ నాయుడు , పెళ్లకూరు మండల తెలుగుదేశం సంచి కృష్ణయ్య , కుందాం సొసైటీ మాజీ అధ్యక్షులు కనుమూరు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలి : కల్యాణ్ భరత్



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం తరపున చౌడేపల్లి శ్రీ అభీష్టద మృత్యుంజేశ్వర స్వామి ఆలయంలో గురువారం 101 టెంకాయలు కొట్టి ,ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా వైయస్సార్ పార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు, చౌడేపల్లిమండల జడ్పిటిసి దామోదర్రాజు, వైయస్సార్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంజిబాబు మండల ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, యాదవ్, మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి ఉదయకుమార్ రెడ్డి ,సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ,వైస్సార్ పార్టీ గ్రీవేన్స్ కార్యదర్శి పవన్ కుమార్ విచ్చేసారు. పూజా కార్యక్రమం అనంతరం వైయస్సార్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సంబంధం లేని తప్పుడు కేసులో 40 రోజులకు పైగా ఆదారాలులేకుండా నిర్బంధించడం సమంజసం కాదు అని ఇది కేవలం కక్షపూరితంగా ఉంది అని అన్నారు . రాజకీయాలకు అతీతంగా, కులాలు చూడకుండా, మతాలు చూడకుండా అందరికి సహాయం చేసిస గొప్ప మనసున్న వ్యక్తి మిథున్ రెడ్డి అని మరి అటువంటి వ్యక్తి కి తొందరగా కేసుల నుండి విముక్తి కలగాలి అని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి ,నవీన్ కుమార్ రెడ్డి, హరీష్ రాయల్, బాగ్యాలత ,హరి ,రామబాణం ,శ్రీనివాసులు, చరణ్ రెడ్డి ,ప్రమోద్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, షేర్ ఖాన్ ,సనాఉల్లా, చాంద్ బాషా ,నాగేంద్ర ,మంజు నాథ్ ,మోహన్ ,అంజనేయులు, శివ, శేఖర్ , గోపి, రాంకీ ,హరి, గంగాధర్ , హరి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత్రదానానికి స్వచ్ఛదంగా ముందుకు రావాలి

## నేత్రదాన ప్రతిజ్ఞాపత్రంపై సంతకం చేసిన జిల్లా కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జాతీయ నేత్ర దాన పక్షోత్స వాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేత్రదానానికి సంబంధించిన ప్రతిజ్ఞా పత్రం పై నేత్రదానానికి స్వచ్ఛందంగా అంగీకారం తెలుపుతూ సంతకం చేసి ఎస్వీ మెడికల్ కాలేజ్ రుయా ఆసుపత్రి నేత్ర విభాగపు అధిపతికి అందించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వారి తండ్రి నేత్రాలను సైతం వారి మరణాంతరం అందించేలా ప్రతిజ్ఞా పత్రం పై సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ..నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరికి కంటిచూపు లభిస్తుందన్నారు. అందుకనే తాను,తన తండ్రి నేత్రాలను సైతం తమ మరణానంతరం ఐ బ్యాంకుకు అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగిందన్నారు. పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స చేయడం ద్వారా తిరిగి పొందవచ్చునని, ఇందుకుగాను దానం చేయబడిన నేత్రం ద్వారా కార్నియా మార్పిడి చేయబడుతుందన్నారు. కావున నేత్రదానానికి సంబంధించి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వవచ్చునన్నారు. అలాగే నేత్రదానాన్ని కుటుంబం సంప్రదాయంగా చేసుకోవాలని తద్వారా మరో ఇద్దరికి కంటి చూపును అందించే అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నేత్రదాన విశిష్టతను తెలుసుకుని, తాము నేత్ర దానం చేయడమే కాకుండా తమ తోటి వారిని సైతం మరణానంతరం వారి నేత్రాలను దానం చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్. బాలకృష్ణ నాయక్, ఎస్.వి.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాధా, ఎస్వి మెడికల్ కాలేజ్ రుయా ఆస్పత్రి కంటి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్. పి ఏ ఎస్ చలపతి రెడ్డి, ఐ బ్యాంక్ టెక్నీషియన్ రమేష్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ సిపి.రాధాకృష్ణన్‌కు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణను కస్తూర్బా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయలు ఘనంగా సన్మానించారు. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనను డాక్టర్ పిసి రాయలు గురువారం ఆలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయం వద్దకు చేరుకున్న మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన్ ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఇందులో ఆయనతో పాటు టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్, ఆలయ అధికారులు ఉన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో గురువారం టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష శిబిరం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దాసు కుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ పర్యవేక్షణలో స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్,నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి. ప్రత్యూష,డాక్టర్ ఎం.లలిత్ వైద్య బృందం రోగులను పరీక్షించారు. ఇందులో భాగంగా బిపి,షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు,పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. అంతకుమునుపు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు,ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత,పిఆర్ఓ చంద్రమోహన్, గ్రామసర్పంచ్ ఎ.రవిరెడ్డి ఎంపిహెచ్ఈవో సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ ఎం.మురళి, ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్ పిలు,ఆశాలు పాల్గొన్నారు.

## వినాయకుడి మండపాలను సందర్శించిన నల్లపరెడ్డి వినోద్ కుమార్‌రెడ్డి



**కోట, మేజర్ న్యూస్** కోట గ్రామపంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాలను మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నలపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి సందర్శించారు. కోట పట్టణంలోని టెంకాయ తోపు లో జరిగిన వినాయక చవితి ఉత్సవాల్లో గురువారం టిడిపి నేత, మాజీ ఎంపీపీ నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో, అన్నీ కూడలలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నా యన్నారు. టెంకాయ తోపులో గత దశాబ్ద కాలంగా యువతి యువ కులు, పెద్దలు టెంకాయ తోపు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకొని సంఘీభావంతో అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీర్వాదం ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాది భాస్కర్, టెంకాయ తోపు విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు కొమారి రామకృష్ణ బాబు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, నాగార్జున, ఆనంద్, మంగీలాల్ నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర ల్యాప్‌టాప్ దొంగల అరెస్ట్

**15 లాప్టాప్ లు స్వాధీనం, వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి**



**రేణిగుంట మేజర్ న్యూస్:** ఐఐటీలో ల్యాప్ టాప్ ల దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగలు ముఠాను అరెస్టు చేసి ల్యాప్ టాప్ లు స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఏర్పేడు మండలం ఐఐటీలో కళాశాలలో ల్యాప్ టాప్ ల చోరీకి పాల్పడిన అంతరాష్ట్ర ముఠాను అరెస్ట్ చేశామని తిరుపతి జిల్లా లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ రవి మనోహర ఆచారి తెలిపారు. గురువారం పట్టణంలోని రేణిగుంట సీఐ జయ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి మాట్లాడుతూ ఏర్పేడు ఐఐటీలో ల్యాప్ టాప్ లు చోరీకి గురి అయ్యాయని ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు అందిందన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మనోహర చారి పర్యవేక్షణలో రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేసి పోలీసుల చాకచక్యంతో ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఎనిమిది లక్షలు విలువ 15 ల్యాప్ టాప్ మూడు మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తమిళనాడుకు చెందిన తమిళ్ సెల్వన్, కోయంబత్తూరుకు చెందిన వీరస్వామి గణేష్ లను అదుపులోకి తీసుకున్నారు. వీరు అనేక దొంగతనాల కేసుల్లో నింది తులుగా ఉన్నారనీ వీరిపై తొమ్మిది కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. బెంగళూరు, చెన్నై, నాగపూర్, జోధాపూర్ బోపాల్ వంటి నగరాల్లో ల్యాప్ టాప్ దొంగలించిన కేసుల్లో నిందితులుగా గుర్తించారు. లాప్టాప్ దొంగలు ముఠాను పట్టుకుని విద్యార్థుల ల్యాప్ టాప్ లు రికవరీ చేసిన పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు జయ చంద్ర, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై నాగరాజు సబ్ డివిజన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చిత్తూరు ఎమ్మెల్యే**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** చిత్తూరు నగర పరిధిలోని ఒకటవ డివిజన్ మురకంబట్టు, అగ్రహారంకు చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం స్థానిక బీవి రెడ్డి కాలనీలోని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నివాసంలో ఎమ్మెల్యే గురజాల చేతుల మీదుగా 30 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు టిడిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చిత్తూరు నగర మేయర్ అముద, టిడిపి సీనియర్ లీడర్ ఎల్బీఐ లోకేశ్వరరెడ్డి, రెండవ డివిజన్ కార్పొరేటర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత యువకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత 14 నెలలుగా సమగ్రంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల యువకులు ఆకర్షితులు కావడం హర్షనీయమన్నారు. యువత దేశాభివృద్ధికి వెన్నెముకలాంటి వారని, అలాంటి యువత రాష్ట్రంలో కూటమి సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల మొగ్గు చూపి కూటమి పార్టీలో చేరుతుండడం శుభ పరిణామమన్నారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోనే యువతకు అన్ని విధాలా లబ్ధి చేకూరుతుందన్న ప్రగాఢ నమ్మకంతోనే తాము టిడిపిలో చేరుతున్నట్లు వెల్లడించారు. కాగా ఈ కార్యక్రమంలో మురకంబట్టుకు చెందిన టిడిపి ముఖ్య నేత ఎల్ఐసి గోపి తదితరులు పాల్గొన్నారు.



# స్వీయ రక్షణలో నైపుణ్యం అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రస్తుత సమాజంలో మహిళల భద్రతకు స్వీయ రక్షణ పద్ధతులు నైపుణ్యాలు నేర్చుకోవడం ఎంతో అవసరమని డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఉషారాణి అన్నా రు. పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 విద్యార్థి వ్యవహారాల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వాలంటీర్లకు గురువారం సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఒక మహిళ ఎక్కడ ఉన్నా, ఏ పరిస్థితిలో ఉన్నా, తనను తాను కాపాడుకునే సామర్థ్యం కలిగి ఉండాల న్నారు. ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, చురుకుదనం పెంచుతాయని అభిప్రాయ పడ్డారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.నీరజ మాట్లాడుతూ మహిళలు శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా మరింత ధైర్యంగా ముందుకు సాగుతారన్నారు. కెన్ బుకాయ్ సిటోరియు కరాటే స్కూల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రత్నాకర్ పాల్గొని ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులు అత్యవసర పరిస్థితుల్లో సరైన నిర్ణయం తీసుకొని వేగంగా స్పందించి సమర్థంగా రక్షించుకో వడానికి అలవర్చుక కుంటారని, ఈ జ్ఞానం ప్రతి మహిళకు ఒక రక్షణ కవచం వంటిదన్నారు. ఆయన వివిధ సెల్ఫ్ డిఫెన్స్ మూవ్స్‌ను ప్రదర్శించి, ప్రమాదకర పరిస్థితు ల్లో తాము ఎలా రక్షించు కోవాలో విద్యార్థినులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఇందులో కంప్యూ టర్ సైన్స్, హోమ్ సైన్స్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ గా ఉడత శ్రీనివాసులు

**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం, ఏరూరు గ్రామంలో వెలసియున్న శ్రీ చెన్నకేసవ స్వామి దేవస్థానం చైర్మన్ గా ఉడత శ్రీనివాసులు ను మరియు కమిటీ సభ్యులను గురువారం ఎన్నుకోవడం జరిగింది.శ్రీ చెన్నకేసవ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులుగా మోమిడి అరుణమ్మ,గుడి రమాదేవి,పనతల బాల సుబ్రహ్మణ్యం, పూడిపర్తి దయానంద రెడ్డి,కనిమేల ,ఆడిపూడి అంకయ్య లను ఎన్నుకున్నారు. శ్రీ చెన్నకేసవ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.నవీన్ కుమార్ నూతన చైర్మన్ మరియు కమిటీ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.శ్రీ చెన్నకేసవ స్వామి దేవస్థానం అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేసి అభివృద్ధి చేస్తానని చైర్మన్ ఉడత.శ్రీనివాసులు తెలిపారు.

# సీఎం పర్యటనలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**శాంతిపురం, మేజర్‌న్యూస్** ఈనెల 29,30 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. వారు పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టండి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ముఖ్యమంత్రి భద్రత అధికారుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మణికంఠ చందోల తదితరులుపాల్గొన్నారు. పరమ సముద్రం నందు, బహిరంగ సభ, హంద్రీనీవా కాల్వ ద్వారా జల హారతి, పైలాన్ పనులను పరిశీలించారు. బహిరంగ సభ వద్ద సుమారు 7000 మంది హాజరుకానన్నారు. రేపటి మధ్యాహ్నం లోపల బహిరంగ సభ వద్ద పనులన్నీ పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, తెలిపారు హైలిప్యాడ్ వద్ద, బహిరంగ సభ వద్ద మెడికల్ క్యాంపుల్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధచట్టంపై
# అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా న్యాయాధికారిణి భారతి**



**పెనుమూరు, మేజర్ న్యూస్** బాల్య వివాహాలు నిషేధ చట్టం-2006 పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని, వివాహ వయస్సు రాని వారికి వివాహం జరుగకుండా అడ్డుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా న్యాయాధికారిణి భారతి అన్నారు. గురువారం పెనుమూరు మండలంలోని ఉగ్రాణం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలన చట్టంపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అలాగే మండలంలోని పులికల్లు పంచాయతీ చెర్లోపల్లి ఎస్టీ కాలనీలో ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒకరికి వివాహ వయసు అమ్మాయిలకు 18 అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన అప్పుడే వివాహాలు జరిపించాలని, లేకుంటే చర్యలు తప్పవని విద్యార్థులకు, గ్రామ వాలంటీర్లకు, పొదుపు మహిళలకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసినచో వారికి అపరాధ రుసుముతో పాటు, జైలు శిక్ష చేపట్టడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎంపిడిఒ కిషోర్ కుమార్, తాసిల్దారు శ్రావణ్ కుమార్. ఎస్టి ఇన్ఫోర్మెంట్ అధికారి రామ్మూర్తి, మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రెడ్డి కళ్యాణి, సర్పంచ్ మమత, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ , పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా తుడా రోడ్డు వినాయక నగర్ కట్టపైన వెలసిన వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో బుధవారం చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, శంకర్ రెడ్డి, గుండాల గోపీనాథ్, ఆలయ నిర్వాహకులు వాసు పద్మావతి, ముని కృష్ణారెడ్డి, కాశవనూరు వాసు, కొండే చెంగారెడ్డి, తొండం నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎం దొరై కన్నయ్య, రామకృష్ణారెడ్డి, సాయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా విఘ్ననాధునికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు .అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలి

## తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథంనాయుడు



**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసి తెలుగు భాషా రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు కోరారు. గురువారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ముందస్తుగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించి, తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ....మాతృభాషలో ప్రావీణ్యం లేకుండా ఇతర భాషల్లో పట్టు రాదన్నారు. పిల్లలు పద్యాలు నేర్చుకోవడం ద్వారా విలువలతో పాటు ధారణ శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, పద్యాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ కార్యదర్శి పుష్ప జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, పుస్తక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, కన్నయ్య నాయుడు, మోక్షిత, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.



## గణనాధుని సేవలో సీ కే బాబు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** వినాయక చవితి పండుగ లో భాగంగా నగరం లోని స్థానిక డి.ఐ.రోడ్డు నందు కొలువుదీరిన గణనాథుడికి మాజీ ఎమ్మెల్యే పీకే బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా నగరం లోని వివిధ ప్రాంతాలలో కొలువుదీరిన వినాయక ప్రతిమల ప్రారంభో త్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అనుచరులు సీకే బాబుతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి




**పలమనేరు మేజర్ న్యూస్** శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్, డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... తెలుగు భాషకు గిడుగు వారు చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. మనం నిజ జీవితంలో సరళమైన భాష మాట్లాడుతున్నామంటే అందుకు ఆయన చేసిన ఉద్యమ ఫలితమే అని కాబట్టి ఇటువంటి మహనీయుల జయంతిని జరుపుకోవాలని వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగిందన్నారు. అనంతరం తెలుగు విభాగ అధిపతి డాక్టర్ వాసు మాట్లాడుతూ.... 20వ శతాబ్ద ప్రారంభంలో గ్రాంధిక భాష వల్ల విద్యార్థులే కాకుండా సామాన్యులు పడుతున్న కష్టాలను తెలిసినా గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాష ఉంటే బోధన సులభతరం అన్నారు. విద్యావ్యవస్థలో సరళమైన తెలుగు ఉందంటే అందుకు ఆయన చేసినా కృషి ఫలితమే కాబట్టి అటువంటి గొప్ప వ్యక్తి జయంతిని జరుపుకోవాలని సంతోష తగ్గ విషయం అన్నారు. అనంతరం తెలుగు భాషలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, అధ్యాపకులు డాక్టర్ నందీశ్వరయ్య, సుబ్బయ్య నాయుడు, షేక్ బెనజీర్, కిరణ్ బాబు, రాజేష్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# ఘనంగా వినాయక నిమర్జన వేడుకలు



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 3వరోజు వినాయకుని నిమర్జనం వేడుకలు కరెస్పాం డెంట్ విద్యాప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో విద్యార్థిని,విద్యార్థులు హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా వినాయకుణ్ణి భక్తి శ్రద్ధలతో పూజించి,ఉట్టి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఆచార సంప్రదాయం ప్రకారం విగ్రహాన్ని నిమ్మార్జనం చేశారు.ఈ విషయం పై కరెస్పాండెంట్ విద్యా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు విద్యార్థులకు భారతీయ సంప్రదాయాన్ని మరియు పర్యావరణ పరిరక్షణను తెలియజేసేందుకు ఎంతో కీలకం అని అన్నారు.వినాయకుని గణనాథుని గా పూజించి,అతని గురు జ్ఞానాన్ని,అడ్డంకులను తొలగించే శక్తిని గుర్తు చేశారు.వినాయకుని నిమజ్జనం సందర్భంగా విద్యార్థులు ఆచార సంప్రదాయాన్ని, సామాజిక మైత్రిని పాటించాలని సూచించారు. వినాయకుని నిమర్జనం గురించి వ్యవహారికంగా, సాంప్రదాయబద్ధంగా, విద్యార్థులకు ఉద్దేశంగా వివరించారు.



## డాక్టర్ మహమ్మద్ ఉమర్‌ను కలిసిన ఆకుల

**పలమనేరు మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ మహమ్మద్ ఉమర్ ను పలమనేరు జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ ఆకుల గజేంద్ర మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారి స్వగృహంలో భోజన ఏర్పాటు చేశారు. అనంతరం కొద్దిసేపు వారు మాట్లాడుకోవడం జరిగింది. చాలా కాలంగా వారు ఇద్దరూ కలవడం చాలా సంతోషదగ్గ విషయం అన్నారు.




## అన్నమాచార్యలో అంతర్గత హ్యాకథాన్ విజయవంతం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కరకంబాడి రోడ్డు లోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో గురువారం అంతర్గత హ్యాకథాన్ విజయవంతమై నట్లు ప్రిన్సిపాల్ డా. సి. నాధముని రెడ్డి తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025లో భాగంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి విభిన్న విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 10 జట్లు, ప్రతి చెట్టులో ఆరుగురు విద్యార్థులు పాల్గొని క్వాంటం టెక్నాలజీ ఆధారిత సమస్యల పరిష్కారాలపై తమ సృజనాత్మకత, కోడింగ్ నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. ఈ హ్యాకథాన్ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్గత హ్యాకథాన్ ప్రధాన లక్ష్యంగా అన్నమాచార్య కళాశాల తరపున ఉత్తమంగా నిలిచిన రెండు చెట్లు ఎంపిక చేసి వాటిని మహిళా వర్సిటీలో జరిగే సెమీఫైనల్స్ కు అర్హత సాధించారని, ఇందులో విజయం సాధించిన జట్లు అమరావతిలో జరిగే ఫైనల్స్ లో పాల్గొంటారని తెలిపారు. ఇందులో ఎస్ పి ఓ సి డాక్టర్ పి హరీష్, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరిలో 22వ కాన్వకేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో 22వ కాన్వకేషన్ 2026 జనవరి నెలలో ఘనంగా నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాన్వకేషన్ లో డిగ్రీ డిప్లమా విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేస్తారని తెలియజేశారు. అర్హులైన విద్యార్థులు వర్సిటీ అధికారిక వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దొంగలు బెడద




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. మంగళవారం రాత్రి రంగులు గోపురం వద్ద ఉన్న జ్ఞానాంబ వద్ద ఉన్న ప్రకారం నుంచి దొంగ రాత్రి 11 గంటలకు ఆలయంలోకి చొరబడినట్లుగా తెలుస్తుంది. భక్తులు కోసం ఏర్పాటు చేసిన 50 రూ కౌంటర్ను బద్దలు కొట్టి 5800 రూ నగదును దొంగ తస్కరించాలని సమాచారం. మూడు అంచలు భద్రత ఉన్న దొంగ ఆలయంలోకి ఎలా వచ్చాడన్నది ప్రశ్నార్థకంగా మారింది. ముక్కంటికే భద్రత లేనప్పుడు ఇక సామాన్య భక్తులు పరిస్థితి ఏంటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే దేవస్థానం అధికారులు స్పందించి దొంగతనం చేసిన దొంగను అరెస్ట్ చేసి, దేవస్థానంలో భద్రత పెంచాల్సిన అవసరం ఉందని శివయ్య భక్తులు తెలిపారు.

## పలమనేరులో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దు - సిపిఐ

**పలమనేరు మేజర్ న్యూస్** కూటమి ప్రభుత్వం మొదలుపెట్టిన విద్యుత్ సంస్కరణలనువ్యతిరేకిస్తామని,ఎట్టిపరిస్థతుల్లో స్మార్టుమీటర్లను అడ్డుకుంటామని పలమనేరు ప్రతిజ్ఞ చేశారు.పలమనేరు మండలంలో విద్యుత్ కార్యాలయంలో గురువారం నిరసన తెలియజేశారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా సిపిఐ మంజునాథ,సిపిఎం ధనమ్మ వహించినారు. 2000సంవత్సరం ఆగస్టు 28వ తేదీన పోలీసుకాల్పుల్లో బషీర్ బాగ్ లో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లర్పిస్తూ "ప్రతిజ్ఞదినం" నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గిరిధర్ గుప్తా సిపిఐ కమిటీ సభ్యుడు కోదండరామయ్య అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అదానీ అంబానీలకు ఊడిగంచేస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేదప్రజలపై భారాలను మోపడం ఆపాలని కోరారు. ట్రూఅప్ ఛార్జీలను నిలిపి వేయాలని, విద్యుత్ ఛార్జీలను పెంచరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సంజయ్ హారతి, గంగప్ప లక్ష్మయ్య, గుర్రప్ప శంకరప్ప రమేష్ శంకరప్ప పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో హెచ్ ఎన్ ఎస్. ఎస్ కెనాల్ ద్వారా ఇరువైపుల స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు విరివిగా పాల్గొని జల హారతి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**-జల హారతిలో ప్రతి ఒక్కరు పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలి**

**- నీటి ఆవశ్యకత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.**

**జల హారతి కార్యక్రమం నందు వృద్ధులను, పిల్లలను తీసుకురాకండి. జిల్లా ఎస్పీ మణికంఠ చందోల**







**కుప్పం, మేజర్ న్యూస్ :**నియోజకవర్గంలో హెచ్ ఎన్ ఎస్. ఎస్ కెనాల్ ద్వారా ఇరువైపుల స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు విరివిగా పాల్గొని జల హారతి కార్యక్రమాలను విజయవంతం చేయాలిఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కడ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి హంద్రీనీవా కాలువ ద్వారా పరమ సముద్రం చెరువునందుజలహారతికార్యక్రమాలలో పాల్గొంటారు, ఆ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, స్పెషలాఫీసర్లు, మండల స్థాయి అధికారులు నాలుగు మండలా లలో హంద్రీనీవా కాలువ ప్రవశించే ప్రాంతాలలో రైతులను జలహారతి కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ముందుస్తే ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోల, కడపిడి వికాస్ మరమత్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈనెల 30 తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో జల హారతి కార్యక్రమాలలో పాల్గొంటారు, వారి పర్యటన విజయవం తం చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగు మండలాలలో సుమారు హెచ్ ఎన్ ఎస్ కెనాల్ 49 కిలోమీటర్ల ప్రయాణిస్తుందని ఆ కెనాల్ సమీపంలో సంబంధిత రైతులు జల హారతి కార్యక్రమాలలో పాల్గొనివిజయవంతంచేయాలని తెలిపారు, రామకుప్పం, శాంతిపురం, కుప్పం, గుడిపల్లి మండలాలకు ప్రత్యేక స్పెషల్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపీ, జిఎం ఇండస్ట్రీ, జిల్లా అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు, కుప్పం నియోజకవర్గంలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయి ఇతర నియోజకవర్గాలలో పోలిస్తే కుప్పం నియోజకవర్గం చాలా తక్కువ శాతం ఉన్నదని తెలిపారు, జలహారతులు రైతులు విరివిగా పాల్గొని, నీటి విశిష్టతను గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచనతో ఈ కార్యక్రమంనిర్వహించుచున్నామని తెలిపారు, అందుకు ప్రతి మండలంలో రైతు సేవ కేంద్రాలలో పనిచేసే సిబ్బంది, తెలుగు సిబ్బంది, నాలుగు మండలాలలో ఒక్కొక్క మండలంలో హంద్రీనీవా ప్రవహించే కాలవలు ద్వారా 25 పాయింట్లు గుర్తించి అక్కడ జల హారతి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి మండల స్థాయి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈనెల 30వ తేదీన 10.30 ఉదయం నుండి 11.15 గంటల వరకు ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఆ సమయంలో కెనాల్ ప్రవహించే ప్రాంతాలలో కెనాల్ కి ఇరువైపుల రైతులు పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క స్థానిక ప్రజా ప్రతినిధులను ఆయా కార్యక్రమాలలో ఆహ్వానం పలకాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి లొకేషన్ నందు పోలీస్ సిబ్బంది నియమించడం జరిగిందని, జల హారతి కార్యక్రమాలలో, వృద్ధులను, పిల్లలను ఆహ్వానించకండి ఆదేశించారు, నీటి యొక్క విశిష్టతను గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిన బాధ్యత మన అందరి పై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ, ఆర్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి, సెరికల్చర్ జెడి పద్మావతి, డిపిఓ, సుధాకర్ రావు, ఇండస్ట్రీ జిఎం సూరిబాబు, ఇతర శాఖల అధికారులు, నాలుగు మండలాల వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**- నాయుడుపేట కోర్టు జడ్జి మీనాక్షి సుందరి**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** సమాజంలో బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని నాయుడుపేట కోర్టు జడ్జి మీనాక్షి సుందరి అన్నారు. ఓజిలి మండలం లోని బట్ల కనుపూరు గ్రామపంచాయతీలో దేవుడి కండ్రిగ గ్రామంలో ఎస్టీ కాలనీలో గురువారం ఓజిలి ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు నాయుడుపేట కోర్టు జడ్జి మీనాక్షి సుందరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమం బాల్యవివాహాలు వాటి పరిణామాలు అంశం పైఅవగాహన విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాగంగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఆ చట్టం గురించి కాలనీ వాసులకు తెలిపారు. 18ఏళ్లు నిండిన అమ్మాయికి, 21 ఏళ్లు ఉన్న అబ్బాయికి వివాహం చేయాలని, చిన్న వయసులో చేయడం వల్ల అమ్మాయిలకు ఆరోగ్య సమస్యలు, పుట్టే పిల్లలకు పౌష్టికాహార లోపంతో ఉంటారన్నారు. చిన్నప్పుడే వివాహం చేయడం వల్ల చదువు ఆగిపోతుందని, దానివల్ల భవిష్యత్ పాడై వారికి ఆర్థిక ఇబ్బందులు వస్తాయని అన్నారు. బాల్య వివాహాలతో పలు అనర్థాలు తలెత్తుతాయని ఆమె తెలియజేశారు. ప్రతి ఒక్కరు బాల్య వివాహాల పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అందుకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక తల్లిదండ్రులు పిల్లలను చదివించాలన్నారు. పిల్లలు, యువత చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉండేందుకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ట్రాఫికింగ్, పోషకాహారం, వంటి వాటి గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో నాయకులు బచ్చల రవీంద్రారెడ్డి, యనమల గురువయ్య , ప్రజలు యువత విద్యార్థులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు అర్బన్ సీఐగా మురళీమోహన్



**పలమనేరు మేజర్ న్యూస్ :** ఇక్కడ పనిచేస్తున్న పలమనేరు అర్బన్ సీఐ నరసింహ రాజు ను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వి ఆర్ కు పంపడం జరిగింది. ఇక్కడకు పలమనేర్ అర్బన్ సిఐగా మురళీమోహన్ గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు తమ దృష్టికి ఏవైనా సమస్యలు తెలిపినచో పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

# ముఖ్యమంత్రి పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టండి

**- రేపటి మధ్యాహ్నం లోపల బహిరంగ సభ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈనెల 29,30 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించినున్నారు. వారు పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టండి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ముఖ్యమంత్రి భద్రత అధికారుల ఆధ్వర్యంలో ఏ ఎస్ ఎల్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ మణికంఠ చందోల తదితరులుపాల్గొన్నారు. పరమచెరువు సముద్రం నందు, బహిరంగ సభ, హంద్రీనీవా కాల్వ ద్వారా జల హారతి, పైలాన్ పనులను పరిశీలించారు. బహిరంగ సభ వద్ద సుమారు 7000 మంది హాజరుకానన్నారు, రేపటి మధ్యాహ్నం లోపల బహిరంగ సభ వద్ద పనులన్నీ పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, తెలిపారు హైలిప్యాడ్ వద్ద, బహిరంగ సభ వద్ద మెడికల్ క్యాంపుల్ నిర్వహించాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# 12 మీటర్ల ఎత్తైన పోల్ ను ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులు

**చిత్తూరు(అర్బన్ మేజర్‌న్యూస్:** వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. చిత్తూరు విద్యుత్ విభాగం ఈ.ఈ ముని చంద్ర ఆదేశాల మేరకు, ఏ.ఈ రాము సూచనలతో, సీనియర్ లైన్మ్యాన్ అక్బర్ ఆధ్వర్యంలో కట్టమంచి చెరువు వద్ద పాత 9 మీటర్ల విద్యుత్ పోల్‌ను తొలగించి, కొత్తగా 12 మీటర్ల ఎత్తైన పోల్‌ను ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో విద్యుత్ తీగలు నీటికి దగ్గరగా రావడం వల్ల ప్రమాదాల అవకాశం ఉందని ముందస్తుగా గుర్తించి అధికారులు ఈ చర్యలు చేపట్టారు. కొత్త పోల్ ఏర్పాటు చేయడం వల్ల ఇప్పుడు భద్రతా సమస్యలు తొలగిపోయి, ప్రజలు సురక్షితంగా నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనే వీలుంది.





## తవణంపల్లి సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**తవణంపల్లి మేజర్ న్యూస్:** తవణంపల్లి మండలం ఈచనేరికి చెందిన ఇద్దరు సీఎం సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ఇద్దరికి రూ.లక్ష మంజూరైంది.సంబంధిత చెక్కులను టీడీపీ నేత కృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి నాయుడు, యువరాజు స్వేరో, అనిల్ కుమార్, యుగంధర్, కృష్ణమ్మ పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మిట్టూరు గ్రామ పరిసరాలలో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. మండలంలోని మిట్టూరు పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకుని తమ సిబ్బందితో దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న రాజేంద్ర, మధు, వెంకటేష్, దొరబాబు, ధనవేలు, వెంకట ముని రెడ్డి, గోపి, నాగయ్యలను అరెస్టు చేసి వారి వద్ద 4740 రూపాయలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు.



## శివయ్య సేవలో అమెరికా నివాసి బద్రి లంకెళ్ళ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనానికి చిత్తూరు నివాసి అమెరికాలో స్థిరపడిన బద్రి లంకెళ్ళు కమిషనర్ - మాడిసన్ మెట్రోపాలిటన్ సీవరేజ్, డిస్ట్రిక్ట్ కమిషన్ సభ్యులు విచ్చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు. సీనియర్ రిపోర్టర్ షేక్ రఫీ స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వాదం ఇప్పించారు.



## క్వాంటం టెక్నాలజీలు భవిష్యత్తులో కీలక పాత్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్వాంటం టెక్నాలజీలు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని, అవి సిలికాన్ వ్యాలీలా మార్పు తీసుకొస్తాయని మహిళా వర్సిటీ వీసీ ఉమ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని సావేరి సెమినార్ హాల్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ 2025 ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి ఉమ ముఖ్య అతిథిగా హాజరై ఇంటర్నల్ హాకథాన్ ను ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు క్వాంటం టెక్నాలజీ వాస్తవ సమస్యల ఆధారంగా తమ సృజనాత్మక పరిష్కారాలను ప్రదర్శించే వేదికగా నిలిచిందన్నారు. విద్యార్థులు, విద్యాసంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని" ఆమె పిలుపునిచ్చారు. రిజిస్టర్ ఎన్ రజిని ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఇలాంటి హాకథాన్‌లలోనే సృజనాత్మకత టెక్నాలజీ కలుస్తాయిన్నారు. యువత



సృజనాత్మక దృక్పథం క్వాంటం ఆధారిత పరిష్కారాలకు దారి తీస్తోందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జి.అంజన్ బాబు, ఎస్.ఎస్.ఐ.ఐ.ఇ-టి.బి.ఐ సిఇఒ డా. జే. సూర్యకుమార్ లు మాట్లాడుతూ డి.ఎస్.టి, ఐ.బి.ఎం, టి.సి.ఎస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల మద్దతు ఈ కార్యక్రమానికి బలం చేకూర్చిందన్నారు. ఇలాంటి హాకథాన్‌లు ప్రతిభను వెలికితీసే వేదికగా, కొత్త ఆలోచనలకు పునాది వేయగల వేదికగా నిలుస్తాయని తెలిపారు.

## ఘనంగా నువకాయ్ ఉత్కల ఉత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం నువకాయ్ ఉత్కల ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్లోబల్ లా



ఇన్స్టిట్యూషన్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్ బెహరా విచ్చేసి ఉత్కల గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహిస్తారని, ఈ విశ్వవిద్యాలయంలో ఉత్కల వాతావరణం విద్యార్థుల ద్వారా కనిపిస్తుందని ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి ఈ మహోత్సవం గొప్పతనాన్ని వివరించారు. విశ్వవిద్యాలయం అన్ని సంస్కృతుల సమాహారమని, సంస్కృత భాషతో పాటు భారతీయ సంస్కృతిని సంరక్షించడమే విశ్వవిద్యాలయం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ నువకాయ్ నూతన మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, రిజిస్ట్రార్, కడియం వెంకట నారాయణరావు, ప్రోక్టర్ ప్రొ.సి.రంగనాథన్, ఫైనాన్స్ ఆఫీసర్ ప్రొ.రాధా గోవింద త్రిపాఠి, డీన్ ఆఫ్ వేదవేదాంగ ప్రొ.కృష్ణేశ్వర ఝా, ప్రదీప్ కుమార్ భాగ్ సాహిత్య విభాగ ఆచార్యులు డాక్టర్ సంతోష్ మాంఝీ పాల్గొన్నారు.

## కొలమాసనపల్లి వైయస్సార్సీపి గ్రామ అధ్యక్షులుగా గోపీనాథ్ రెడ్డి, సంతోష్

**పలమనేరు మేజర్ న్యూస్:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీ కి చెందిన వైయస్ఆర్సీపీ పార్టీ గ్రామ అధ్యక్షులుగా గోపీనాథ్ రెడ్డి, సంతోష్ లను ఎన్నుకోవడం జరిగిందని రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సోమవారం రోజు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని తెలిపారు. ఆరోజు పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి ని, సంతోషలను, సన్మానించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి, చెంగారెడ్డి, వీరభద్ర, గోవిందస్వామి,



అమర్నాథ్ రెడ్డి, శ్రీనివాసులతోపాటు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.